ఆంధ్రజ్యోతి

andhrajyothy.com బుధవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 39.5 ၊ కనిష్ఠం 25.4



నిజామాబాద్
జిల్లా వార్తలు

5

గురువారం 3 ఏప్రిల్ 2025





మాట్లాడుతున్న జిల్లా న్యాయాధికారి సునీత కుంచాల

పట్టుదలతో చదివి ఉన్నత స్థానంలో నిలవాలి

- జిల్లా న్యాయాధికారి సునీత కుంచాల

ఆర్మూర్ రూరల్, ఏప్రిల్ 2 (ఆంధ్రజ్యోతి): విద్యార్థినులు పట్టుదలతో చదివి ఉన్నత స్థానంలో నిలిచి తల్లిదండ్రులకు, పాఠశాలకు పేరు తీసుకురావాలని జిల్లా న్యాయాధికారి సునీత కుంచాల అన్నారు. బుధవారం ఆర్మూర్‌లోని కేజీబీవీ పాఠశాల విద్యార్థినులకు శానిటరి, న్యాప్‌కిన్స్, వెండింగ్ మిషన్ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చదువుతో పాటు క్రమశిక్షణ అలవర్చుకోవాలన్నారు. విద్యార్థినులు తమ కిష్టమైన రంగాన్ని ఎంచుకొని అందులో రాణించేందుకు కృషి చేయాలని సూచించారు. కేజీబీవీ పాఠశాల ఆర్మూర్‌లోని బాలికల పాఠశాలకు డీసీపీ బస్వారెడ్డి, అడ్వకేట్ ఎంకే నరేందర్, శానిటరి, న్యాప్‌కిన్స్, వెండింగ్ మిషన్‌లను బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ సీనియర్ సివిల్ జడ్జి నసీమ సుల్తానా, కేజీబీవీ జిల్లా అధికారి భాగ్యలక్ష్మీ, పాఠశాల ప్రత్యేకాధికారి గంగామణి, హెచ్ఎం వనజ రెడ్డి, వినోద తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినులకు వెండింగ్ మిషన్‌ను అందజేస్తున్న దృశ్యం





- పరీక్షలు ముగియడంతో విద్యార్థుల కేరింతలు

- హాస్టల్ నుంచి విద్యార్థులను తీసుకెళ్తున్న తల్లిదండ్రులు





ముగిసిన పది పరీక్షలు

- పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థుల సందడి
- హాస్టళ్ల నుంచి ఇంటి బాట పట్టిన విద్యార్థులు
- రద్దీగా బస్టాండ్, రైల్వేస్టేషన్ ప్రాంతాలు

నిజామాబాద్ అర్బన్, ఏప్రిల్ 2 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి వార్షిక పరీక్షలు ముగియడంతో విద్యార్థులు ఇంటిబాట పట్టారు. గత నెల15న ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు బుధవారం నిర్వహించిన సాంఘికశాస్త్రం పరీక్షతో ముగిశాయి. దీంతో విద్యార్థులు ఉత్సాహంగా పరీక్ష కేంద్రాల నుంచి బయటకు వచ్చి సందడి చేశారు. స్నేహితులంతా ఒక్కచోట చేరి తమ భవిష్యత్తు ప్రణాళికల గురించి చర్చించుకున్నారు. తిరిగి ఎప్పుడు కలుసుకుంటామో అంటూ.. భావోద్వేగానికి గురయ్యారు. హాస్టళ్లలో ఉన్న విద్యార్థుల కోసం తల్లిదండ్రులు, శ్రేయోభిలాషులు వెంట రాగా తమ సొంత ఊళ్లకు పయనమయ్యారు. దీంతో బస్టాండ్, రైల్వేస్టేషన్ ప్రాంతాలు సందడిగా మారాయి. జిల్లా వ్యాప్తంగా 141 పరీక్షా కేంద్రాల్లో నిర్వహిం చిన చివరి రోజు పరీక్షకు మొత్తం 22,743 మంది విద్యార్థులకుగాను 22,695 మంది హాజరు కాగా 48 మంది గైర్హాజరయ్యారు. చివరి రోజు ఎలాంటి మాస్ కాపీయింగ్ కేసు నమోదు కాలేదు. కాగా, పరీక్షలను విజయవంతంగా నిర్వహిం చేందుకు సహకరించిన అధికారులకు, సిబ్బందికి డీఈవో అశోక్ కృతజ్ఞతలు తెలిపారు.

చేపపిల్లల ఉత్పత్తి కేంద్రం పునర్నిర్మాణమయ్యేనా!?

- రూ.4 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు
- నిధుల మంజూరుకు గ్రీన్ సిగ్నల్ వచ్చేనా?
- అందరిచూపు చేపపిల్లల ఉత్పత్తి కేంద్రం వైపు

7

లింగంపేట్‌లో ఘనంగా రథోత్సవం

- ఉత్సవాల్లో భాగంగా ఆలయం వద్ద కుస్తీ పోటీలు



7





ఆన్‌లైన్ బెట్టింగ్‌కు యువకుడి బలి

ఆకాష్ (ఫైల్)

- బెట్టింగ్‌లో రూ.5లక్షలు పోగొట్టుకున్న యువకుడు
- మనస్తాపంతో గడ్డి మందు తాగి ఆత్మహత్యకు యత్నం
- చికిత్స పొందుతూ ఆకుల కొండూర్ యువకుడి మృతి

మోపాల్, ఏప్రిల్ 2 (ఆంధ్రజ్యోతి): ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు గ్రామీణ ప్రాంత యువకులు బలవుతున్నారు. బెట్టింగ్‌లో తీవ్రంగా నష్టపోయిన ఓ యువకుడు గడ్డి మందు తాగి ఆత్మహత్యకు యత్నించగా.. చికిత్స పొందుతూ మృతిచెందిన ఘటన రూరల్ మండలంలో జరిగింది. రూరల్ మండలంలోని ఆకుల కొండూర్ గ్రామానికి చెందిన ఆకాష్ (22)అనే యువకుడు మండలంలోని ఓ ప్రెటోల్ బంక్‌లో పనిచేస్తున్నాడు. సదరు యువకుడు ఆన్‌లైన్ బెట్టింగ్‌కు అలవాటు పడి ఇటీవల రూ.5లక్షలను పోగొట్టుకున్నాడు. ఈ విషయం తల్లిదండ్రులకు తెలిస్తే ఏమంటారోనని భయపడి మార్చి 26న గడ్డిమందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే అతడిని చికిత్స నిమిత్తం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందాడు. ఆకాష్‌కు భార్య, ఆరు నెలల బాబు ఉన్నాడు. యువకుడి తండ్రి గంగారాం ఫిర్యాదు మేరకు రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా, మూడు నెలల క్రితం మోపాల్ మండలం న్యాల్‌కల్ గ్రామానికి చెందిన ఓ యువకుడు ఐపీఎల్ బెట్టింగ్‌లో లక్ష రూపాయలను పోగొట్టుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు.



ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు

- జిల్లాలో మహిళా గ్రూపులకు 330 కేంద్రాల కేటాయింపు
- సహకార సంఘాలకు తగ్గించి మహిళా గ్రూపులకు ప్రాధాన్యం
- జిల్లాలో 9లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని నిర్ణయం
- ఇప్పటి వరకు 36 కేంద్రాలు మాత్రమే ఏర్పాటు
- జోరందుకున్న వరి కోతలు
- మరిన్ని కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతుల వినతి

నిజామాబాద్, ఏప్రిల్ 2 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ దఫా యాసంగి ధాన్యం కొనుగోళ్లలో మహిళా గ్రూపులకు ప్రాధాన్యం ఇస్తున్నారు. అన్ని మండలాల పరిధిలో సహకార సంఘాల మాదిరిగానే మహిళా గ్రూపులతో కొనుగోలు చేయించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లాలో ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల్లో సగం వరకు మహిళా గ్రూపులకే కేటాయిస్తున్నారు. ధాన్యం కొనుగోళ్లలో వారికి అవకాశం కల్పించి సంఘాలు మరింత బలోపేతం అయ్యే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. సహకార సంఘాల ద్వారా కొనుగోలు చేయడం వల్ల ప్రతీసీజన్‌లో ఇబ్బందులు ఎదురుకావడంతో పాటు క్వింటాలుకు ఎక్కువ మొత్తంలో తరుగు తీస్తున్నారనే ఆరోపణలు రావడంతో ఈ దఫా వాటికి తగ్గిస్తున్నారు. కొన్ని సంఘాలలో ధాన్యం కొనుగోళ్లలో అవకతవకలు జరగడంతో రాష్ట్రస్థాయిలో తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా ఈ సంఘాలకు కేటాయింపులు చేస్తున్నారు. జిల్లాలో కోతలు జోరందుకోగా ఇప్పటి వరకు నామమాత్రంగానే కొనుగోలు ప్రారంభిం చారు.

ఊపందుకున్న వరి కోతలు

జిల్లాలో వరి కోతలు ఊపందుకున్నాయి. బోధన్ డివిజన్‌లో ఎక్కువ మొత్తంలో కోతలు పూర్తికాగా ఇతర డివిజన్‌లలో కూడా వరి కోతలు మొదలయ్యాయి. మొదట కోసిన రైతు లు ధాన్యాన్ని వ్యాపారులకు అమ్మకాలు చేస్తుండగా సన్నరకం వేసిన రైతులు మాత్రం కొనుగోలు కేంద్రాల కోసం వేచి చూస్తున్నారు. జిల్లాలో ఈ దఫా యాసంగి ధాన్యం కొనుగోలుకు మొత్తం 660కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. జిల్లాలో ఈ యాసంగిలో 4లక్షల 19వేల ఎకరాల్లో వరి సాగు అయ్యింది. మొత్తం 11.80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అధికారులు అంచనా వేశారు. ఈ ధాన్యంలో సుమారు 9లక్షల మెట్రిక్ టన్నుల వరకు కొనుగోలు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. దీనిలో సన్నరకం ధాన్యం 6లక్షల మెట్రిక్ టన్నులు ఉండగా దొడ్డు రకం ధాన్యం 3లక్షల వరకు కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు చేశారు. ఏప్రిల్, మే నెలల్లో 80 శాతం వరకు ధాన్యం కొనుగోలు చేసి జూన్ నెలలో మిగతా కొనుగోళ్లను పూర్తి చేసే విధంగా ఏర్పాట్లను చేశారు. వరిసాగు చేసిన అన్ని గ్రామాల పరిధిలో ఈ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసే విధంగా కసరత్తు చేశారు.

660 కేంద్రాల ఏర్పాటుకు నిర్ణయం

జిల్లాలో ప్రతీసీజన్‌లో సహకార సంఘాల ద్వారానే 80 శాతం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యాన్ని కొనుగోలు చేసి మిల్లులకు తరలించారు. ఈ సంఘాలతో పాటు ఐకేపీ, మార్కెటింగ్ శాఖల ఆధ్వర్యంలో మరికొన్ని కేంద్రాలను ఏర్పాటు చేసి కొనుగోలు చేశారు. జిల్లాలో ఈ సీజన్‌లో మొత్తం 660 కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకున్నారు. వీటిలో సుమారు 330 కేంద్రాల వరకు మహిళా గ్రూపుల ద్వారానే ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఆయా మండలాల పరిధిలోని గ్రామాల వారిగా యాక్టివ్‌గా ఉన్న గ్రూపులను గుర్తించి వారికి కొనుగోలు బాధ్యతలను అప్పగిస్తున్నారు. మహిళా గ్రూపులను బలోపేతం చేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు బాధ్యతలను అన్ని జిల్లాల పరిధిలో అప్పగిస్తున్నారు. వరి పండించే గ్రామాల్లో కనీసం ఒక మహిళా గ్రూపు ఉండే విధంగా అధికారులు ఏర్పాట్లను చేస్తున్నారు. ధాన్యం కొనుగోలుకు అవసరమైన సామాగ్రిని మార్కెటింగ్ శాఖ ద్వారా మహిళా గ్రూపులకు సమకూరుస్తున్నారు. ధాన్యం కొనుగోలుతో పాటు రైతుల వారిగా కొనుగోలు చేసిన ధాన్యాన్ని ట్యాబ్ ఎంట్రీ చేసేందుకు వారికి శిక్షణ ఇస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఈ వారంలోనే ఎంపిక చేసిన అన్ని గ్రూపుల ద్వారా ధాన్యం కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లను చేస్తున్నారు. ప్రతీ సంవత్సరం 80 శాతం వరకు సహకార సంఘాలకు కొనుగోలు కేంద్రాల బాధ్యతను అప్పచెప్పిన ఎంట్రీ సమయంతో పాటు ఆ తర్వాత కమీషన్ వచ్చిన సమయంలో అవకతవకలు ఎక్కువగా జరుగుతుండటంతో ఈ దఫా ఈ సంఘాలకు కొనుగోలు కేంద్రాల బాధ్యతను తగ్గిస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలో మహిళా గ్రూపుల ద్వారా ధాన్యం కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సాయాగౌడ్, పౌరసరఫరాల సంస్థ డీఎం శ్రీకాంత్‌రెడ్డి, తెలిపారు.

ఊపందుకోని కొనుగోళ్లు..

జిల్లాలో ధాన్యం భారీగా వస్తుండగా కొనుగోళ్లు మాత్రం ఇంకా ఊపందుకోలేదు. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో వరి కోతలు మొదలైన ఇప్పటి వరకు అధికారికంగా 36 కేంద్రాలు మాత్రమే ఏర్పాటు చేశారు. వీటి ద్వారా కేవలం 3వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే సేకరించారు. జిల్లాలోని బోధన్ డివిజన్ పరిధిలో అన్ని మండలాల్లో వరి కోతలు ఎక్కువగా జరుగుతున్నాయి. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు కాకపోవడంతో రైతులు ఎక్కువ మొత్తంలో వ్యాపారులకు అమ్మకాలు చేస్తున్నారు. ఈ డివిజన్ పరిధిలో గంగాకావేరి రకం సాగు చేసిన రైతులు క్వింటాలు రూ.1900లకు పచ్చి ధాన్యాన్ని అమ్మకాలు చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటైతే మద్దతు ధర క్వింటాలుకు రూ.2320లు ఏ గ్రేడ్‌కు ఇవ్వనుండగా సాధారణ రకానికి రూ.2300లు ఇవ్వనున్నారు. ప్రభుత్వ కొనుగోళ్లు ఏర్పాటు చేయకపోవడం అకాల వర్షాలు పడే అవకాశం ఉండటంతో ఎక్కువ మంది రైతులు వ్యాపారులకు అమ్మకాలు చేస్తున్నారు. కర్నూల్, మిర్యాలగూడ, సూర్యపేట్, కర్నాటకలోని రాయచూర్, బల్లారి నుంచి వ్యాపారులు వచ్చి ఈ ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. ముందే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మద్దతు ధరకు కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.

బీఆర్ఎస్ రజతోత్సవ సభపై ఎర్రబెల్లిలో సమావేశం

- సమావేశానికి హాజరైన ఉమ్మడి జిల్లా నేతలు
- సభపై దిశానిర్దేశం చేసిన మాజీ సీఎం కేసీఆర్

నిజామాబాద్, ఏప్రిల్ 2 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభ నిర్వహణ కోసం ఉమ్మడి నిజామాబాద్, మెదక్ జిల్లాల నేతలతో ఆ పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్ సమావేశం అయ్యారు. ఎర్రబెల్లిలో బుధవారం నిర్వహించిన సమావేశంలో సభ ఏర్పాట్లు, ఇతర విషయాలపై చర్చించారు. రజతోత్సవం సందర్భంగా నిర్వహించే ఈ సమావేశానికి ఉమ్మడి జిల్లా నుంచి భారీ ఎత్తున క్యాడర్‌ను తరలించే విధంగా చూడాలని ఆదేశాలను ఇచ్చారు. హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి వద్ద నిర్వహించే ఈ బహిరంగ సభకు ప్రతి నియోజకవర్గం నుంచి 5వేలకు తగ్గకుండా పార్టీ నేతలను తరలించే విధంగా చర్యలను తీసుకోవాలని కేసీఆర్ సూచించారు. ఉమ్మడి జిల్లా పరిధిలో నిర్వహించిన ఈ సమావేశంలో మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, బిగాల గణేష్ గుప్త, ఆశన్నగారి జీవన్‌రెడ్డి, జాజుల సురేందర్, గంప గోవర్ధన్, హన్మంత్ షిండే, కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు ముజీబ్ ఉద్దీన్, బోధన్ ఇన్ చార్జి అయేషా షకీల్‌తో పాటు ఇతర నేతలు పాల్గొన్నారు. మాజీ సీఎం కేసీఆర్‌తో పాటు వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో పార్టీ రజతోత్సవ సభతో పా టు ఇతర అంశాలపై చర్చించారు. ఉమ్మడి జిల్లా పరిధిలో ఉన్న పార్టీ పరిస్థితిని కూడా కేసీ ఆర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. పూర్తిస్థాయి లో పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న సభ ఏర్పాట్లపైనే చర్చ జరిగినట్లు ఉమ్మడి జిల్లాకు చెందిన నేతలు తెలిపారు.



బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో ఉమ్మడి జిల్లా పార్టీ నేతలు

సన్నబియ్యం పంపిణీ సాఫీగా జరగాలి

- కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు

నిజామాబాద్ అర్బన్, ఏప్రిల్ 2 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో సన్నబియ్యం పంపిణీ ప్రక్రియ సాఫీగా జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు అధికారులకు ఆదేశించారు. నగరంలోని శివాజీనగర్‌లోగల 21వ నెంబర్ రేషన్ షాపును కలెక్టర్ బుధవారం సందర్శించి లబ్ధిదారులకు స్వయంగా సన్నబియ్యం పంపిణీ చేశారు. రేషన్ దుకాణానికి కేటాయించబడిన సన్నబియ్యం నాణ్యతను పరిశీలించిన కలెక్టర్ కోటాకు అనుగుణంగా బియ్యం నిల్వలు అందుబాటులో ఉన్నాయా అని ఆరా తీశారు. స్టాక్ రిజిస్టార్‌ను తనిఖీ చేసి దానికి అనుగుణంగా బియ్యం స్టాక్ ఉందా లేదా పరిశీలించారు. బయోమెట్రిక్ ద్వారా రేషన్ కార్డుదారులకు బియ్యం పంపిణీ చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ తన వెంట ఉన్న అధికారులకు కీలక సూచనలు చేశారు. పంపిణీలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో రేషన్ కార్డులు కలిగిన 4లక్షల 2వేల 154 కుటుంబాలలోని 13లక్షల 10వేల 12 మంది సభ్యులకు ప్రతీనెలా 8248.076 మెట్రిక్ టన్నుల సన్నబియ్యం ఉచితంగా అందించడం జరుగుతుంద న్నారు. జిల్లాలో మంగళవారం నుంచి సన్నబియ్యం ప్రక్రియ ప్రారంభమైందని బుధవారం మధ్యాహ్నం నాటికి 3183.095 మెట్రిక్ టన్నుల బియ్యం

మిగతా 8వ పేజీలో...



రేషన్ దుకాణంలో బియ్యాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

నాళేశ్వర్ గ్రంథాలయాన్ని సందర్శించిన చైర్మన్


జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడిని సన్మానిస్తున్న దృశ్యం

నవీపేట,ఏప్రిల్2(ఆంధ్రజ్యోతి): మండలంలోని నాళేశ్వర్‌లోని గ్రామీణ గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతిరెడ్డి రాజిరెడ్డి సందర్శించారు. స్థానిక గ్రామీణ గ్రంథాలయంలో ఫర్నీచర్, ఇతర సౌకర్యాలను స్థానికులు ఏర్పాటు చేసుకోవడం పట్ల వారిని అభినందించారు. గ్రంథాలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రంథాలయ సంస్థ చైర్మన్, పలువురు నాయకులను స్థానికులు శాలువా, మెమోంటోలతో సన్మానించారు. అనంతరం నాళేశ్వర్, తుంగిని, నిజాంపూర్, లింగాపూర్, సిరన్‌పల్లిలో జై బాపు, జైభీమ్, జైసంవిధాన్ కార్యక్రమంలో భాగంగా పాదయాత్రలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్, రాజేందర్‌గౌడ్, మహిపాల్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం


ఇన్‌చార్జి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు చేపడుతున్న దృశ్యం

బోధన్‌రూరల్,ఏప్రిల్2(ఆంధ్రజ్యోతి): రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశానుసారం తాను రైతులకు అందుబాటులో ఉండి అవసరమైన సేవలు ఎప్పటికప్పుడు అందిస్తానని బోధన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఇన్‌చార్జి చైర్మన్ చీల శంకర్ అన్నారు. బుధవారం బోధన్ ఏఎంసీ ఇన్‌చార్జి చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వం వైస్ చైర్మన్‌గా ఉన్న చీల శంకర్‌కు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన అంకు సంధ్యరాము ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా ఉద్యోగం రావడంతో ఆమె చైర్మన్ పదవికి రాజీనామా చేశారు. అనంతరం బోధన్ ఎమ్మెల్యే ఇన్‌చార్జి చైర్మన్‌గా బాధ్యతలను అప్పగించారు. బుధవారం బోధన్ ఏఎంసీ చైర్మన్‌గా చీల శంకర్ బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సేవలు చేయడానికి అవకాశం కల్పించిన మాజీమంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఆయన ఆదేశాల ప్రకారం ఎప్పుడు రైతులకు అండగా ఉంటూ సమస్యలను పరిష్కారిస్తూ వారి అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో డీసీసీ డెలిగేట్ గంగాశంకర్, మండల అధ్యక్షులు నాగేశ్వర్‌రావు, మందర్నా రవి, వై.నరేందర్‌రెడ్డి, పోతారెడ్డి, పాషామొయినోద్దీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

● మార్కెట్ కమిటీలో రైతులకు అన్నవితరణ

బోదన్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీలో రైతులకు ప్రతిరోజు అన్నదానం అందించేందుకు కార్యక్రమాన్ని ప్రారంభించారు. బుధవారం మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఇన్‌చార్జి చైర్మన్ చీల శంకర్ వేసవికాలాన్ని దృష్టిలో పెట్టుకుని మార్కెట్ కమిటీకి వరి ధాన్యాన్ని తరలించేందుకు రైతులు వస్తుంటారని వారికి ఇబ్బందులు కలగకుండా ఉచిత అన్నదాన ఆర్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ డెలిగేట్ గంగాశంకర్, మండల అధ్యక్షులు నాగేశ్వర్, నరేందర్ రెడ్డి, పోతారెడ్డి, గణపతిరెడ్డి, పాల్గొన్నారు.

తాగిన మత్తులో వ్యక్తి హల్‌చల్

నవీపేట,ఏప్రిల్2(ఆంధ్రజ్యోతి): నవీపేట ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం రాత్రి ఓ వ్యక్తి మద్యం సేవించి న్యూసెన్స్ చేశారు. ఆసుపత్రి సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం నవీపేటకు చెందిన వ్యక్తి తన కుమారుడికి చర్మ సంబంధమైన ఎలర్జీ ఉందని, అతనికి చికిత్స అందించాలని రాత్రి సమయంలో ఆసుపత్రికి వచ్చాడు. మద్యం మత్తులో ఉన్న అతడు ఆసుపత్రి సిబ్బందిని దుర్భాషలాడుతూ న్యూసెన్స్ చేశాడు. దీంతో వారు స్థానిక పోలీసులకు సమాచారం అందించడంతో ఆసుపత్రికి పోలీసు సిబ్బంది చేరుకున్నారు. అనంతరం మద్యం సేవించి న్యూసెన్స్ చేస్తున్న వ్యక్తిని పోలీసులు గట్టిగా మందలించి బయటకు పంపించారు. రోగులకు సేవలందించే వైద్య సిబ్బందిని మద్యం మత్తులో ఇకపై ఎవరైనా అకారణంగా దూషించిన, విధులకు ఆటంకం కలిగించినా సదరు వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిబ్బంది కోరుతున్నారు.

సైబర్ నేరాలపై అవగాహన అవసరం

వర్ని,ఏప్రిల్2(ఆంధ్రజ్యోతి): వర్ని మండల కేంద్రంలోని మ్యాట్రిక్స్ పాఠశాలలో బుధవారం సైబర్ నేరాలపై సైబర్ క్రైమ్ పోలీసు స్టేషన్ ఏసీపీ వెంకటేశ్వర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిజిటల్ అరెస్ట్, ఆన్‌లైన్ బెట్టింగ్, ఐపీఎల్ బెట్టింగ్‌లకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యాక్రమంలో వర్ని ఎస్ఐ మహేష్, సిబ్బంది గౌతం, అక్బర్, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'ప్రతి ఒక్కరూ భక్తిభావం అలవర్చుకోవాలి'

నవీపేట, ఏప్రిల్ 2 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ భక్తిభావం పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందని అఖిల భారత హనుమాన్ సేవాసమితి విజయవాడ పీఠాధిపతి శ్రీ దుర్గాప్రసాద్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని శ్రీ రామాలయంలో హనుమాన్ మాలధారులను ఉద్దేశించి మాట్లాడారు. హనుమాన్ మాలధారులు నిష్ఠతో దీక్షను కొనసాగించినట్లయితే వారికి దైవానుగ్రహం తప్పక కలుగుతుందని అన్నారు. సేవ, దయ, జాలి గుణాన్ని ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని ఆయన సూచించారు. పీఠాధిపతి శ్రీ దుర్గాప్రసాద్‌ను హనుమాన్ మాలధారులు సన్మానించారు.

జాడిజమాల్‌పూర్ వృద్ధాశ్రమం సందర్శన

బోధన్‌రూరల్,ఏప్రిల్2(ఆంధ్రజ్యోతి): మండలంలోని జాడిజమాల్‌పూర్ గ్రామంలో గల వృద్ధాశ్రమాన్ని బుధవారం పద్మసింగ్, రమణ, సుజాత జిల్లా అధికారుల ఆదేశానుసారం సందర్శించారు. వృద్ధాశ్రమంలో మొత్తం 16మంది వృద్ధులు ఉన్నారని, ఒకరు మానసిక వికలాంగుడు అని పేర్కొన్నారు. వృద్ధాశ్రమంలో ఉన్న వారిని కొడుకులు, కోడళ్లు చూడక ఇక్కడ ఉన్నట్లు తెలిపారు.

ఈఎంటీ దినోత్సవ వేడుకలు

బోధన్‌రూరల్,ఏప్రిల్2(ఆంధ్రజ్యోతి): ఈఎం ఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీస్ సంస్థలో పని చేస్తున్న 108సిబ్బంది బుధవారం ఈఎంటీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏటా ఏప్రిల్ 2వ తేదిన 108సర్వీస్‌లో పని చేస్తున్న ఏమర్జెన్సీ మెడికల్ టెక్నిషియన్స్ సేవలకు గుర్తింపుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారని పీఎం వసంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈఎంటీ అందిస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు.

గొల్లపల్లిలో నందీశ్వర విగ్రహం కోసం భూమిపూజ

రామారెడ్డి, ఏప్రిల్ 2 (ఆంధ్రజ్యోతి): గొల్లపల్లి గ్రామ ప్రధాన రోడ్డు పై బుధవారం వీడీసీ ఆధ్వర్యంలో గొల్లపల్లి ఎక్స్‌రోడ్డు వద్ద కామారెడ్డి - రామారెడ్డి వెళ్లే నందీశ్వర విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి భూమిపూజ నిర్వహించారు. గొల్లపల్లి గ్రామానికి చెందిన వీడీసీ, రాజకీయ నాయకులు, యువకులు భూమిపూజ నిర్వహించారు.

ప్రతి ధాన్యం గింజనూ కొనుగోలు చేస్తాం

● తహసీల్దార్ శ్రావణ్ కుమార్

రెంజల్,ఏప్రిల్2(ఆంధ్రజ్యోతి): రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తామని తహసీల్దార్ శ్రావణ్ కుమార్ అన్నారు. బుధవారం రెంజల్ మండల కేంద్రంలో సొసైటీ ఆధ్వర్యంలో రెంజల్, సాటాపూర్, తాడ్‌బిలోలి గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మొబిన్ ఖాన్, సొసైటీ చైర్మన్ మొయినొద్దీన్‌తో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి రైతు పండించిన ధాన్యాన్ని తప్పకుండా కొనుగోలు చేస్తుందని, కొనుగోలు కేంద్రాల ద్వారానే ధాన్యాన్ని విక్రయించాలని, ఏ గ్రేడ్ ధాన్యానికి 2320రూపాయలు, బీ గ్రేడ్ ధాన్యానికి 2300రూపాయలు చెల్లించడం జరుగుతుందన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు.

● రైతులు దళారులను ఆశ్రయించవద్దు

రైతులు తాము పండించిన పంటను దళారుల పాలు చేయకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఐకేపీ ఏపీఎం చిన్నయ్య అన్నారు. బుధవారం సాటాపూర్, బోర్గాం, అంబేద్కర్ నగర్ గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్ శ్రావణ్ కుమార్, మండల అధ్యక్షుడు మొబిన్ ఖాన్‌తో కలిసి ప్రారంభించారు. రైతులు అధిక లాభాలు ఆర్జించాలంటే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారానే సాధ్యమవుతుందని, తాము పండించిన పంటలను దళారుల పాలు చేయకుండా కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్, నాయకులు సాయిరెడ్డి, జావీదోద్దీన్, సాయిబాబా గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుర్మె శ్రీను, డైరెక్టర్ అగ్గు నారాయణ, సాయిరెడ్డి, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు కార్తీక్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గైని కిరణ్, శివ, యోగేష్, ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

నవీపేట: మండలంలోని కోస్లీ పంచాయతీ పరిధిలోని ఫకీరాబాద్‌లో బుధవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఉషారాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్వింటాలు ఏ గ్రేడ్ ధాన్యానికి 2320రూపాయలు, బీ గ్రేడ్ ధాన్యానికి 2300రూపాయలు చెల్లించడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. మండలంలోని వివిధ గ్రామాలలో 22 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం భూమేష్ గౌడ్, వీవోఏలు రమాతార, లత, అర్చన, ఏఈవో వినోద్, వీడీసీ సభ్యులు శ్రీధర్ బాబు, గంగాధర్ ఉన్నారు.

● నేడు నవీపేట, నాగేపూర్‌లలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

మండలంలోని నవీపేట, నాగేపూర్‌లలో గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందని నవీపేట సొసైటీ చైర్మన్ అబ్బన్న, నాగేపూర్ సొసైటీ చైర్మన్ శైలేష్ కుమార్‌లు వేర్వేరు ప్రకటనలలో తెలిపారు. రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని వారు కోరారు.

కోటగిరి: పొతంగల్ మండలంలోని కొడిచర్ల గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో బుధవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాన్ని కోటగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్వాక్రా సంఘాల బలోపేతానికి ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను కేటాయించిందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి గిట్టుబాటు ధరను పొందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం బస్వంత్, గ్రామ సంఘం అధ్యక్షురాలు పోశవ్వ, కార్యదర్శి బాలమణి, సీసీలు రమా, విఠల్, సాయిబాబా, రమేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సిరికొండ:మండలంలోని కొండూర్ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్నిఏపీఎం కిరణ్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవి బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో గేగు సురేష్‌రెడ్డి, ప్రవీణ్ రెడ్డి,రాంరెడ్డి, సదానందం, ఎస్.భాస్కర్, క్యాషపురం భాస్కర్, మాజీ ఉపసర్పంచ్ మహిపాల్, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సత్యరాజ్, సభ్యులు పాల్గొన్నారు.

పీసరగుట్ట తండాలో

సిరికొండ మండలం కొండూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని పీసరగుట్ట


రెంజల్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్

తండాలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలని డీఆర్‌డీవో పీడీని ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ఆదేశించారు.పీసరగుట్ట తండాకు చెందిన గిరిజనులు బుధవారం ఎమ్మెల్యే భూపతిరెడ్డిని కలిసి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయించాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే వెంటనే డీఆర్‌డీవో పీడీకి ఫోన్ చేసి తండాలో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరారు. ఐకెపి ఆధ్వార్యంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంబిస్తున్నట్లు ఎమ్మెల్యే చెప్పడంతో తండాకు చెందిన గిరిజనులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యేను హొన్నాజిపేట్ మాజి సర్పంచ్ బేల్దారి కృష్ణ అధ్వార్యంలో తిరుపతినాయక్,ఇతర తండాకు చెందిన పెద్దలు కలిశారు.

మోపాల్:గ్రామాల్లోఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మోపాల్ సొసైటీ చైర్మన్ గంగారెడ్డి అన్నా రు. బుధవారం మోపాల్ మండల కేంద్రంలో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చే సిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటను మధ్య దళారులకు అమ్ముకొని మోసపోకుండా ఉండేందుకు ప్రభుత్వం గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఈకార్యక్రమంలో సొసైటీ పాలకవర్గం సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

సిరికొండ: ఆరుగాలం కష్టించి పండించన ధాన్యాన్ని దళారులకు అమ్ముకోవద్దని సిరికొండ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులు చెల్లెం గంగాధర్ రైతులకు విజ్ఞప్తి చేశారు. పీఏసీఎస్ పరిదిలోని చిన్నావాల్గోట్,అన్నాపూర్ణేశ్వరీ కాలనీ లో కొనుగోలు కేంద్రాలను అధ్యక్షులు చెల్లెం గంగాధర్ బుధవారం ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యాన్ని అమ్ముకుంటే గిట్టుబాటు ధర లభిస్తుందని అన్నారు.రైతులకు ఎలాంటి మోసం కూడ జరుగదన్నారు. సన్నరకం ధాన్యాన్ని ప్రభుత్వానికి అమ్ముకుంటే క్వింటల్ ధాన్యానికి రూ. ఐదు వందల బోనస్ చెల్లిస్తుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు ఫైలారం గంగారెడ్డి,మాజీ సర్పంచ్ బాడాల మహిపాల్‌రైతులు సాయరెడ్డి, దడివే గణేష్, మోహన్‌రెడ్డి పంచాయతీ కార్యదర్శి శరణ్య పలువురురైతులు, పీఏసీఎస్ కార్యదర్శి గిరిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఎడపల్లి: ఎడపల్లి మండల కేంద్రంతోపాటు మండలంలోని దుబ్బాతాండ, మంగళ్‌పాడ్, వడ్డాపల్లి, బ్రాహ్మణ్‌పల్లి గ్రామాలలో బుధవారం ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏపిఎం గంగారాం, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మన్నె శ్రీదేవి, ఆయా గ్రామాల సమాఖ్య అధ్యక్షులు ప్రారంబించారు.రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందాలని సూచించారు. ఈకార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య సభ్యులు, సీసీలురైతులు పాల్గొన్నారు.

బోధన్‌రూరల్: మహిళ సాధికారితే ధ్యేయంగా మహిళలు అన్ని రంగాలలో రాణించాలనే ఉద్దేశంతో వరి కొనుగోలు కేంద్రాలను మహిళ సంఘాలకు ప్రభుత్వం అప్పగిస్తుందని టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్, మండల అధ్యక్షుడు నాగేశ్వర్ రావు అన్నారు. బుధవారం బోధన్ మండలంలోని పెంటాఖుర్దు గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అన్ని రంగాలలో రాణించాలన్నారు. మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక రకాలుగా కృషి చేస్తుందన్నారు. రైతులు తమ ధాన్యాన్ని వరి కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని, దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ అధికారులు, సిబ్బంది, గ్రామ సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

'అసత్య ప్రచారాలు మానుకోవాలి'


పాదయాత్ర చేస్తున్న డీసీసీబీ చైర్మెన్ రమేష్

నందిపేట, ఏప్రిల్ 02 (ఆంధ్రజ్యోతి): మహనీయుల గురించి అసత్య ప్రచారాలను మానుకోవాలని బీజేపీ నాయ కులకు డీసీసీబీ చైర్మెన్ కుంట రమేష్ రెడ్డి హితవు పలికారు. బుధవారం నందిపేట మండలంలోని సిద్దాపూర్, వన్నెల్(కే) గ్రామాలలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ జెండాలను ఎగురవేశారు. ప్రధాన కూడళ్లలో పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా డీసీసీబీ చైర్మెన్ కుంట రమేష్ రెడ్డి మాట్లాడుతూ మహనీయుల గురించి అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను పక్కదోవ పట్టిస్తున్న పార్టీలకు బుద్ది చెప్పి, ప్రజలకు మహాత్మాగాంధీ అంబేద్కర్‌ల గురించి వివరించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించే విధంగా పని చేయాలని డీసీసీబీ చైర్మెన్ కుంట రమేష్ రెడ్డి సూచించారు. కార్యక్రమంలో నిజామాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెంట ఇంద్రుడు, మండల పార్టీ అధ్యక్షులు మంద మహిపాల్, ఐలాపూర్, చింరాజ్‌పల్లి పీఏసీఎస్‌ల చైర్మెన్‌లు మీసాల సుదర్శన్, బొంకం గంగారెడ్డి, డీసీసీబీ మాజీ డైరెక్టర్ లోక హన్మాండు ఉన్నారు.

నంది పేట (డొంకేశ్వర్): డొంకేశ్వర్ మండలంలోని నికాల్‌పూర్, కోమట్‌పల్లి గ్రామాల్లో బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పాదయాత్రలు చేశారు. అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు మహత్మా గాంధీ, అంబేద్కర్ ఫొటోలతో జై బాపు, జై బీమ్, జై సంవిధాన్ నిర్వహించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు భూమేష్, సీనియర్ నాయకులు దేగాం గంగారెడ్డి, మోర్తాడ్ భోజారెడ్డి, బీం నాయక్ తదితరులు ఉన్నారు.

ఏర్గట్ల : అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు జైబాపు జైభీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం కాంగ్రెస్ నాయకులు పాదయాత్ర చేశారు. మండలంలోని తాళ్ళరాంపూర్, గుమ్మిర్యాల్, దోంచంద గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మహనీ [illegible] అవమానిస్తోందని, ప్రజాస్వామ్యాన్ని రక్షించు కోవడానికి రాహుల్ గాంధీ జైబాపు జైభీమ్ జై సంవిధాన్ నినాదానికి పిలుపు నిచ్చారన్నారు.


ఏర్గట్లలో పాదయాత్ర చేస్తున్న నాయకులు

కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు శివన్నోల్ల శివకుమార్, మండల పార్టీ అధ్యక్షుడు సోమ దేవరెడ్డి, బాల్కొండ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆడెం గంగాప్రసాద్, బద్ధం లింగారెడ్డి, ముస్కు మోహన్, పన్నాల నర్సారెడ్డి, గడ్డం జీవన్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

వేల్పూర్ : మండలంలోని పలు గ్రామాలలో బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు. ఉదయం దొన్కంట్, దర్మోరా, శెట్‌పల్లి గ్రామాలలో కాంగ్రెస్ నాయకులు పాదయాత్రలు చేసి ఇందిరాగాంధీ , అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలల వేశారు. కార్యక్రమానికి మండల ఇంచార్జి వెల్మ భాస్కర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమాలలో వెల్మ రంజిత్, అడ్వాల మనోజ్, ఆనంద్, సంజీవ రెడ్డి, రొక్కం మురళి, వెంకటేష్, రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

మోర్తాడ్ : మండలంలోని వెంకటాపూర్, కొమన్‌పల్లి, కుకునూర్, అంక్సాపూర్, పోచంపల్లి, పడిగెల గ్రామాలలో బుధవారం జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ పాదయాత్రను కాంగ్రెస్ నాయకులు చేపట్టారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్మూర్‌టౌన్ : ప్రతీ ఒక్కరు మహాత్మగాంధీని స్మరించుకుంటు అహింస శాంతి సిద్ధాంతాలను అలవర్చుకోవాలని కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి వినయ్‌కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని 11, 12, 30 వార్డులలో జైబాపు, జైబీమ్, జైసంవిదాన్ కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన రాజ్యాంగాన్ని కాపాడుకోవాలన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ సాయిరెడ్డి, మార్కెట్ యాడ్ చైర్మన్ సాయిబాబా గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ లింగాగౌడ్, కాంగ్రెస్ నాయకులు అయ్యప్ప శ్రీనివాస్, పండిత్ పవన్, డొండి రమణ, జిమ్మి రవి, కొంతం మురళి పాల్గొన్నారు.

హత్యకేసులో నిందితుడి అరెస్ట్

వేల్పూర్ , ఏప్రిల్02(ఆంధ్రజ్యోతి): వేల్పూర్ మండలం పచ్చల నడ్కుడ గ్రామంలో శంకర్ అనే వ్యక్తి హత్య కేసులో నిందితుడిని బుధవారం అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు ఆర్మూర్ రూరల్ సీఐ శ్రీధర్‌రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మార్చి 22వ తేదీన నిందితుడు హత్యకు గురైన శంకర్ వీరిద్దరు పచ్చల నడ్కుడ గ్రామంలోని రంజాన్ బీ ఇంటిలో నివాసం ఉంటున్నారు. మార్చి 22న వీరిద్దరు రాత్రి సమయంలో మద్యం సేవించి గొడవ పడ్డారన్నారు. నిందుతుడు బాలాజీ ఇంతకు ముందు మహారాష్ట్రలోని కొండలవాడి పోలీస్ స్టేషన్‌లో హత్యా నేరం ఉందన్నారు. నిందితుడు బాలాజీ భార్యతో శంకర్ వివాహేతర సంబంధం పెట్టుకున్నాడని ఆరోపిస్తూ బాలాజీ శంకర్‌తో గొడవ పడ్డాడన్నారు. శంకర్‌ని కర్రతో కొట్టి, చేతులతో చాతి, తొడల బాగాలలో కొట్టడం వల్ల శంకర ఆ రోజు రాత్రి స్పృహ తప్పి పడిపోయాడన్నారు. మరుసటి రోజు తెల్లవారుజామున బాలాజీ నిద్ర లేచి చూడగా శంకర్ ఎంత పిలిచినా లేవకపోవడంతో అతను చనిపోయాడని భావించి ఎప్పటి లాగనే మృతుడిని అదే గదిలో ఉంచి బయట నుంచి తలుపులు పెట్టి గడియ పెట్టి వెళ్లిపోయాడన్నారు. నిందితుడు బాలాజీ కోసం గాలిస్తుండగా బుధవారం రోజు వేల్పూర్‌కు వచ్చి పచ్చల నడ్కుడకు వెళ్ళె రోడ్డులో ఉన్నాడని, పక్కా సమాచారంతో పోలీసులు వెళ్ళి బాలాజీని అదుపులోకి తీసుకొని రిమాండ్ నిమిత్తం కోర్టుకు పంపించామని రూరల్ సీఐ తెలిపారు.

గ్రంథాలయానికి ఫ్రిడ్జ్ అందజేత

కామారెడ్డిటౌన్,ఏప్రిల్ 2(ఆంధ్రజ్యోతి):కామారెడ్డి గ్రంథాలయ సంస్థ పరిధిలోని భిక్కనూరు, దోమకొండ శాఖ గ్రంథాలయాలకు భిక్కనూరుకు చెందిన లాయర్ రాజాగౌడ్ వాటర్ కూలింగ్ ఫ్రిడ్జ్‌ను అందించారని బుధవారం గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్దిచంద్రకాంత్‌రెడ్డి అన్నారు. పాఠకులు, నిరుద్యోగుల సౌకర్యార్థం ఏర్పాటు చేయడం అభినందించదగిన విషయమన్నారు. కార్యక్రమంలో సిబ్బంది మౌనిక, కపిల్ పాల్గొన్నారు.

'పాపన్న గౌడ్ విగ్రహాన్ని నెలకొల్పాలి'

కోటగిరి,ఏప్రిల్2(ఆంధ్రజ్యోతి): సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేయాలని గీత పనివారాల సంఘం రాష్ట్ర కార్యదర్శి విఠల్ గౌడ్ డిమాండ్ చేశారు. కోటగిరి మండల కేంద్రంలోని గీత పరిశ్రమ సహకార సంఘం ఆధ్వర్యంలో పాపన్న గౌడ్ వర్ధంతిని బుధవారం నిర్వహించారు. పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజనులను ఏకం చేసి రాజ్యాధికారం కోసం పోరాడితే సాధించలేనిది ఏది లేదని చెప్పిన మహనీయుడు పాపన్న గౌడ్ అని కొనియాడారు. పాపన్న గౌడ్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై నెలకొల్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు గంగాప్రసాద్, ప్రకాష్, కృష్ణ, శ్రీనివాస్, సాయికృష్ణ, ప్రశాంత్ పాల్గొన్నారు.

బాసరలో ఆత్మహత్యాయత్నం.. కాపాడిన పోలీసులు

నిజామాబాద్ అర్బన్, ఏప్రిల్ 2 (ఆంధ్రజ్యోతి): నగరంలోని బోయిగల్లికి చెందిన గంగాప్రసాద్ కుటుంబ కలహాలతో తన ఇద్దరు పిల్లలతో కలిసి బాసర గోదావరిలో ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించగా అక్కడి పోలీసులు అడ్డుకున్నారు. బుధవారం మధ్యాహ్నం గంగాప్రసాద్ తన బైక్‌పై ఇద్దరు పిల్లలతో కలిసి బాసర గోదావరి బ్రిడ్జిపై ఆగి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నిస్తుండగా అక్కడే డ్యూటీలో ఉన్న కానిస్టేబుల్ మోహన్‌సింగ్ అతన్ని అడ్డుకున్నాడు. గంగాప్రసాద్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించి కౌన్సెలింగ్ నిర్వహించి వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. డ్యూటీలో ఉండి ఆత్మహత్యాయత్నాన్ని అడ్డుకున్న కానిస్టేబుల్ మోహన్‌సింగ్‌ను పలువురు అభినందించారు.

సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం


సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న లబ్ధిదారులు

ఏర్గట్ల, ఏప్రిల్ 2 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని రేషన్ షాప్‌ల వద్ద బుధవారం కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో రేషన్ లబ్ధిదారులకు సన్నబియ్యం అందిస్తుండటంతో హర్షం వ్యక్తం చేస్తూ రేషన్ లబ్ధిదారులు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పార్టీయని ఇచ్చిన మాట ప్రకారం రేషన్ లబ్ధిదారులకు సన్నబియ్యం ఇస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు శివన్నోల్ల శివకుమార్, రేండ్ల రాజారెడ్డి, గడ్డం జీవన్, బద్ధం లింగారెడ్డి, ముస్కు మోహన్, పన్నాల నర్సారెడ్డి, ఓర్సు రాములు, మునిమాణిక్యం అజయ్, దండెవోయిన సాయికుమార్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

'అవినీతిపై విచారణ జరిపించాలి'


సహకార సంఘం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న సీపీఐ నాయకులు

కోటగిరి,ఏప్రిల్2(ఆంధ్రజ్యోతి): బోగస్ రైతుల ముసుగులో బోనస్ డబ్బులను స్వాహా చేసిన ఘటనపై విజిలెన్స్ అధికారులతో విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. కోటగిరి మండల కేంద్రంలోని సహకార సంఘం కార్యాలయం ఎదుట బుధవారం సీపీఐ నాయకులు, రైతులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ నియోజకవర్గ ఇన్‌చార్జి దుబాస్ రాములు మాట్లాడుతూ సొసైటీకి గత ఖరీఫ్‌లో వరి ధాన్యం అమ్మిన రైతుల జాబితాను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. బోగస్ రైతుల పేరుతో బోనస్ డబ్బులు సుమారు 50లక్షల రూపాయలు స్వాహా చేసినట్లు ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు విఠల్ గౌడ్, గంగాధర్, రాములు, ఆనంద్, మాజీ ఎంపీటీసీ సలీం, కూచి సాయిబాబా, నజీర్, నర్సయ్య, శివరాజు, హన్మాండ్లు, సోహెల్, వాజీద్, సాయిలు తదితరులున్నారు.

నగరంలో కత్తిపోట్లు

నిజామాబాద్ అర్బన్, ఏప్రిల్ 2 (ఆంధ్రజ్యోతి):నగరంలోని ఆరవ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం సాయంత్రం కత్తిపోట్ల కలకలం రేగింది. బోధన్ రోడ్‌లోని నిజాంసాగర్ కెనాల్‌కట్ట ప్రాంతంలో షేక్ గౌస్ అనే వ్యక్తిపై ముగ్గురు యువకులు కత్తులతో దాడి చేశారు. పాత కక్షల నేపథ్యంలో ముగ్గురు యువకులు షేక్ గౌస్‌పై కత్తితో దాడి చేయగా మూడు చోట్ల కత్తిపోట్లు దిగాయి. ఈ ఘటనలో షేక్ గౌస్ కడుపులోంచి పేగులు బయటకు వచ్చాయి. హుటాహుటీన గౌస్‌ను జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. కూలీ పని చేసే చోట యువకుల మధ్య తలెత్తిన విబేదాలు కత్తిపోట్లకు దారితీసి నట్లు తెలుస్తుంది. ఈ మేరకు 6వ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. రంజాన్ రోజు నగరంలో కత్తులతో యువకులు హల్ చల్ చేసిన ఘటన మరువకముందే నగరంలో కత్తిపోటు జరగడం కలకలం రేపింది.

హోటళ్లను తనిఖీ చేసిన మున్సిపల్ అధికారులు

ఆర్మూర్ టౌన్ , ఏప్రిల్ 02 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ పరిధిలోని పలు హోటళ్ళను మున్సిపల్ అధికారులు తనిఖీ చేశారు. మున్సిపల్ పరిధిలో హోటళ్ళతో పాటు రెస్టారెంట్, బేకరీలలో పరిశుభ్రత పాటించాలని యజమానులకు సూచించారు. అలాగే ప్లాస్టిక్‌ను తనిఖీ చేపట్టి పలు షాపులకు జరిమానా విదించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సానిటరి ఇన్‌స్పెక్టర్ గజానంద్, పర్యవరణ ఇంజనీర్ పూర్ణమౌలి, సిబ్బంది అర్జున్ , రమేష్, రవి, సంతోష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల అదుపు

● ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డి

నందిపేట, ఏప్రిల్ 2 (ఆంధ్రజ్యోతి): గ్రామాలు, మండలాలు, మున్సిపాలిటీలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుంటే నేరాలను అదుపు చేసుకోవచ్చని ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం నందిపేట మండలం లక్కంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమన్నారు. ఈ నిజాన్ని గుర్తించి సీసీ కెమెరాలను బాధ్యతగా తీసుకొని ప్రతీ గ్రామ, మండల కేంద్రాల్లో ఏర్పాటు చేయాలని ఏసీపీ కోరారు. దుకాణాదారులు, ఆలయ కమిటీలు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వీటి ఏర్పాటుతో దొంగతనాలు జరుగవని, రోడ్డు ప్రమాదాలు జరిగితే నిందితులను గుర్తు పట్టవచ్చని ఏసీపీ తెలిపారు. దీని వలన నేరాలు అదుపులోకి వస్తాయని, సీసీ కెమెరాలను ఏర్పాటు ప్రతీ ఒక్కరు సహకరించాలని ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డి కోరారు. లక్కంపల్లి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన ప్రతీ ఒక్కరికి ఏసీపీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కుమ్మరి చిన్నయ్య, రాజశేఖర్, సురేష్, వీడీసీ సభ్యులు తధితరులు ఉన్నారు.

పనిముట్లను ప్రారంభించిన విశ్వబ్రాహ్మణులు

వేల్పూర్, ఏప్రిల్02(ఆంధ్రజ్యోతి): వేల్పూర్ మండల కేంద్రంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో వీర బ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పని ముట్లను ప్రారంబించారు. ఉగాది రోజు పని ముట్లను పక్కకు పెట్టిన విశ్వబ్రాహ్మణులు బుధవారం తిరిగి పనిముట్లను ప్రారంభించడం జరిగిందని విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు శ్రీధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యవర్గ సభ్యులు, విశ్వబ్రాహ్మణులు పాల్గొన్నారు.

అంకాపూర్‌లో సన్నబియ్యం పంపిణీ

ఆర్మూర్ రూరల్ , ఏప్రిల్01(ఆంధ్రజ్యోతి): అంకాపూర్‌లో బుధవారం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మార్క్‌ఫెడ్ చైర్మన్ మార గంగారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఇచ్చిన హామీలను సీఎం రేవంత్‌రెడ్డి అమలు పరుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మార చంద్రమోహన్, ఆర్ఐ దశరత్, ఏఎంసీ డైరెక్టర్ అమృత్‌రావు, పంచాయితీ కార్యదర్శి హారిక తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్ టౌన్ : పట్టణంలోని హుస్నాబాద్ కాలనీ 35వ వార్డులో గల రేషన్ షాపులో మాజీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ సడక్ వినోద్ సన్నబియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం పనిచేస్తున్నాడని ప్రజల అవసరాలను తెలుసుకొని సన్నబియ్యం పంపిణీ చేస్తున్నారని ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కలిగోట శ్రీనివాస్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

'ఉద్యోగాలు కల్పించాలి'

కామారెడ్డిటౌన్,ఏప్రిల్ 02(ఆంధ్రజ్యోతి): సాంస్కృతిక సారథిలో ఉద్యోగాలు కల్పించాలని జిల్లా ఉద్యమ నిరుద్యోగుల కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు సాయిలు యాదవ్ అన్నారు. బుధవారం జిల్లా కార్యాల యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం జిల్లా కళాకారులు గల్లీనుంచి ఢిల్లీదాకా ఆటపాటలతో ఉద్యమాన్ని ఉధృతం చేశామన్నారు. ప్రత్యేక తెలంగాణ కోసం పోరాడితే గత ప్రభుత్వం కేవలం 550 మందికిఉద్యోగాలు ఇచ్చి చేతులు దులుపుకుందని, ఇప్పుడున్న సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఏర్పడగానే ఉద్యోగాలు ఇస్తామని చెప్పి సంవత్సరం గడిచినా ఉద్యోగాలు ఇవ్వడం లేదని అన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌యాదవ్, రాజలింగం, ఎల్లయ్య, దేవరా జీరెడ్డి, వెంకన్న పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్ రాయితీ సదుపాయం గడువు పెంపు

● ఈ నెల 30 వరకు చెల్లింపునకు అవకాశం
● సద్వినియోగం చేసుకోవాలని కోరిన కలెక్టర్

నిజామాబాద్ అర్బన్, ఏప్రిల్ 2 (ఆంధ్రజ్యోతి): అనధికార లే అవుట్ల క్రమబద్ధీకరణ, ప్లాట్ల రెగ్యూలరైజేషన్ కోసం రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఎల్ఆర్ఎస్ 25 శాతం రాయితీ సదుపాయాన్ని పొడిగించిందని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు తెలిపారు. మార్చి 31తో గడువు ముగియగా ప్రజల నుంచి వచ్చిన అభ్యర్థనల మేరకు ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ గడువును ఈ నెల 30 వరకు పొడిగించిందన్నారు. జిల్లాలోని అర్హులైన వారందరూ ఈ వెసులుబాటును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎల్ఆర్ఎస్ ప్రక్రియను సులభతరం చేసేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఎఫ్‌టీఎల్ నిషేధించిన సర్వే నెంబర్ మినహా ఎల్ఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకున్న అందరికి రెగ్యూలరైజేషన్ రుసుము నిర్ణయించడం జరిగిందని రుసుము ఎంత అనేది ఎవరైనా తమ సెల్‌ఫోన్ నెంబర్ ద్వారా లాగిన్ అయ్యి పరిశీలించుకోవచ్చన్నారు. ఫీజు చెల్లించేందుకు అర్హత ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులు ఏప్రిల్ 30లోగా నిర్ణీత రుసుము చెల్లిస్తే 25 శాతం రిబెట్ వర్తిస్తుందని తెలిపారు. ఇప్పటికే జిల్లాలో అనేక మంది తమ ప్లాట్లను, అనధికార లే అవుట్లను రాయితీతో కూడిన రుసుము చెల్లించి రెగ్యూలరైజ్ చేసుకున్నారని ఆయన తెలిపారు. వివిధ కారణాల వల్ల రెగ్యూలరైజేషన్ చేసుకోలేకపోయిన వారి కోసం మరో అవకాశం కల్పిస్తూ రాయితీ సదుపాయం గడువును ఈనెలా ఖరువరకు పొడగించిందన్నారు. అనధికార లేఅవుట్‌లు చేసి అందులో పది శాతం ప్లాట్లను విక్రయించిన వారికి మిగతా ప్లాట్లను క్రమబద్ధీకరించుకునే వెసులుబాటు ఉందని ఆయన సూచించారు. క్రమబద్ధీకరించని భూముల్లో ఎటువంటి రిజిస్ట్రేషన్‌లకు, నిర్మాణాలకు అనుమతి మంజూరు చేయడం జరగదని దీనిని దృష్టిలో పెట్టుకొని అర్హులైన వారందరూ ఈనెల 30లోపు క్రమబద్ధీకరణ చేసుకోవాలని తెలిపారు.

సంతోషిసాయిబాబా ఆలయ పునఃప్రతిష్ఠాపన పూజలు ప్రారంభం

నిజామాబాద్ కల్చరల్, ఏప్రిల్ 2 (ఆంధ్రజ్యోతి): నగరంలోని నాందేవ్‌వాడలో గల శ్రీసంతోషిసాయిబాబా ఆలయ పునఃప్రతిష్టాపన పూజలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. దేవాదాయ, ధర్మాదాయ శాఖ పరిధిలోని ఆలయ అర్చకులు, అధికారుల సమక్షంలో గణపతి, గౌరీ, విశ్వక్‌సేన, పుణ్యాహవచనం, ఆవాహిత దేవత పూజలు, యాగశాల ప్రవేశం, హోమం కార్యక్రమాలు నిర్వహించారు. పండితులు వేలేటి పశుపతిశర్మ, రామశర్మ, సముద్రాల శ్రీధరాచార్య, ఉమామహేశ్వర శర్మ, గోవర్ధన కృష్ణమాచార్యులు, కలకుంట్ల శ్రీధరా చార్య వేదమంత్రాలు పఠించగా ఆలయ అర్చకులు శ్రీబాష్యం కృష్ణ మాచార్య పూజాదికార్యక్రమాలు నిర్వహించారు.


మట్టితో నిర్మాణం చేసిన చేప పిల్లల నర్సరీ ఇదీ


శిథిలావస్థకు చేరిన సిమెంట్ నర్సరీలు ఇవే


శిథిలావస్థకు చేరిన చేప పిల్ల ఉత్పత్తి కార్యాలయం

చేప పిల్లల ఉత్పత్తి కేంద్రం పునర్నిర్మాణమయ్యేనా..!?

● రూ.4 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు ● నిధుల మంజూరుకు గ్రీన్ సిగ్నల్ వచ్చేనా..!? ● అందరి చూపు చేప పిల్లల ఉత్పత్తి కేంద్రం వైపు

నిజాంసాగర్, ఏప్రిల్ 2 (ఆంధ్రజ్యోతి): నిజాంసాగర్ ప్రాజెక్టుకు అనుసంధానంగా ఉన్న చేప పిల్లల ఉత్పత్తి కేంద్రం.. చేప పిల్లల ఉత్పత్తి కేంద్రానికి ఆలనా పాలనా లేక ప్రస్తుతం చేప పిల్లలు ఉత్పత్తికి నోచుకోవటం లేదు. కార్యాలయాలు చేప పిల్లల ఉత్పత్తి చేసే నర్సరీలు, మట్టి చెరువులు శిథిలావస్థకు పేరుకుపోయాయి. దీంతో దాదాపు 30 ఏళ్లుగా ఈ చేప పిల్లల ఉత్పత్తి కేంద్రంలో ఉత్పత్తికి నోచుకోవటం లేదు. ప్రభుత్వాలు, అధికారులు మారుతూ వస్తున్నప్పటికీ ఈ కేంద్రంపై నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిజాంసాగర్ ప్రాజెక్టుకు అనుసంధానంగా 11 ఎకరాల ప్రభుత్వ భూమిలో 1962 సంవత్సరం చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కేంద్రంలో లక్ష్యాన్ని మించి చేప పిల్లలను ఉత్పత్తి చేస్తూ ఉండేవారు. ఈ కేంద్రంలో ఉత్పత్తి చేసిన చేప పిల్లలు రాష్ట్ర రాజధానిలోని ఎంతో ప్రాముఖ్యత సంచరించుకునేది కాలక్రమేనా పాలకులు, అధికారులకు చేప పిల్లలు ఉత్పత్తి కేంద్రానికి నిర్లక్ష్యం చేశారు. ఈ కేంద్రంలో ఉన్న 36 సిమెంట్ నర్సరీలు 8 మట్టి చెరువులు నిర్మాణం చేయడంతో పాటు చేదబావిని కూడా ఏర్పాటు చేశారు. నిజాంసాగర్ ప్రాజెక్టు నుంచి ఈ కేంద్రానికి నీటి సరఫరా కోసం నిర్మాణ దశలోనే పైపులైన్లను వేశారు. ఇక్కడ అప్పట్లో పని చేసిన అధికారుల నిర్లక్ష్య వైఖరికి పైప్‌లైన్‌లన్నీ ధ్వంసమై పోయాయి. ఉత్పత్తి కేంద్రంలో చేద బావిని కూడా తవ్వించడమే కాకుండా ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్‌ను కూడా నిర్మాణం చేసి చేద బావిలో హై పవర్ విద్యుత్ మోటార్లను బిగించి ఓవర్ హెడ్ వాటర్ నింపి నర్సరీలకు నీటి సరఫరా చేసేవారు అప్పట్లో ప్రాజెక్టు నుండి వచ్చే నీటితో పాటు ఓవర్ ట్యాం కు ద్వారా నీటిని నర్సరీలకు వినియోగించుకొని లక్షల చేప పిల్లలను ఉత్పత్తి చేసేవారు దాదాపు 50 సంవత్సరాలు వరకు ఉత్పత్తి కేంద్రంలో అధికారులు లక్ష్యాన్ని మించి చేప పిల్లలను ఉత్పత్తి చేసేవారు. ఉత్పత్తి చేసిన చేప పిల్లలను ఉభయ జిల్లాలోని బాన్సువాడ, ఎల్లారెడ్డి, జుక్కల్ నియోజక వర్గాల్లోని చెరువుకుంటలోనే కాకుండా మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల పరిధిలో ఉన్న గ్రామపంచాయతీ చెరువుల్లో చేపలను విడుదల చేసేవారు. మత్స్య కార్మికుల ఉద్ధరణ కోసం ప్రభుత్వం అప్పట్లో రాయితీపై అందిస్తూ ఉండే వారు. నిజాంసాగర్ చేప పిల్లలు ఉత్పత్తి కేంద్రం కళా హీనంగా మారింది. ఏ ఒక్క సిమెంట్ నర్సరీలో నీరు నిలువకపోవడంతో చేప పిల్లలు ఉత్పత్తికి నోచుకోవటం లేదు. 80 సంవత్సరాల కింద నిర్మాణం చేసిన ఈ చేప పిల్లల ఉత్పత్తి కేంద్రం ఆవరణలో ఉన్న కార్యాలయాలు కూడా శిథిలావస్థకు పేరుకుపోయాయి. ఉత్పత్తి కేంద్రంలో ఉన్న సిబ్బందిని కూడా నిజామాబాద్, కామారెడ్డి, పోచంపాడు ప్రాంతాలకు బదిలీలు చేశారు. కేవలం ఈ కేంద్రంలో మత్స్య అభివృద్ధి అధికారితో పాటు ఫీల్డ్‌మెన్ ముగ్గురు, స్వీపర్ ఒక్కరు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. ఈ సిబ్బంది విధులు నిర్వహించాలంటే ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని విధులు నిర్వహిస్తూ ఉంటారు. తెలంగాణ ప్రభుత్వం హయాంలో పదేళ్ల పాటు వంద శాతం రాయితీపై చేప పిల్లలను రిజర్వాయర్లతో పాటు చెరువుకుంటలో కూడా విడుదల చేసింది. నిజామాబాద్, కామారెడ్డి, పోచంపాడు, నిజాంసాగర్ ఉత్పత్తి కేంద్రాల్లో చేప పిల్లలు ఉత్పత్తి జరగకపోవడంతో రాష్ట్ర స్థాయిలోనే ప్రభుత్వం సమైకాంధ్ర నుంచి చేప పిల్లలను విడుదల చేసేందుకు టెండర్ల ద్వారానే చేప పిల్లలను విడుదల చేయుచున్నారు తప్ప ఉత్పత్తి కేంద్రాల మాట పాలకులు అధికారులు మర్చిపోతూనే ఉన్నారని, మత్స్య కార్మికులు ఉత్పత్తి కేంద్రాలను పునర్నిర్మాణం చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం నిజాంసాగర్ చేప పిల్లల ఉత్పత్తి కేంద్రానికి పునర్నిర్మాణం చేపట్టేందుకు నాలుగు కోట్ల రూపాయల ప్రతిపాదనలు పంపాలని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు అధికారులకు సూచించారు. నాలుగు కోట్ల ప్రతిపాదనలు మత్స్యశాఖ కమిషనర్ కార్యాలయంలోనే మగ్గుతున్నాయి. నిజాంసాగర్ చేప పిల్లల ఉత్పత్తి కేంద్రానికి పూర్వ వైభవం వచ్చేందుకు జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావుపైనే ఉందని మత్స్య కార్మికులు చర్చించుకుంటున్నారు.


ఆ కాలంలో తవ్విన ఊట బావి ఇదే

అవగాహన లోపం.. లేబర్ కార్డుకు దూరం

● ప్రభుత్వ పథకాలకు దూరమవుతున్న కార్మికులు ● అవగాహన కల్పిస్తే మరింత మందికి ప్రయోజనం

కోటగిరి, ఏప్రిల్ 2 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో కార్మికులకు తమ హక్కుల గురించి అవగాహన లేకపోవడంతో లేబర్ కార్డులకు దూరమవుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఈ పరిస్థితి ఎక్కువగా కనబడుతోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలులోకి తీసుకువస్తుండడంతో ఇప్పుడిప్పుడే కార్డులు పొందేందుకు కార్మికులు ఆసక్తి చూపుతున్నారు. ప్రభుత్వం తరఫున అవగాహన కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం చూపుతుండడంతో కార్మికులు సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారు. గ్రామీణ ప్రాంతాలు, చిన్న చిన్న పట్టణాల్లో కార్మికులు లేబర్ కార్డుల గురించి అవగాహన పొందడం చాలా కష్టంగా ఉంటుంది. ప్రభుత్వం అవగాహన కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

● ఉమ్మడి జిల్లాలో సుమారు లక్షకు పైగా కార్డులు

ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో సుమారు 20లక్షలకు పైగా జనాభా ఉండగా ఇందులో 70శాతం మంది వివిధ రంగాలలో కార్మికులుగా పని చేస్తున్నారు. ఇప్పటి వరకు కేవలం లక్ష మందికి మాత్రమే లేబర్ కార్డులు ఉండడం గమనార్హం. ఈ గణాంకాలు చూస్తే కేవలం పదిశాతం లోపు మాత్రమే కార్మికులు కార్డులు పొందినట్లు తెలుస్తుంది.

● లేబర్ కార్డు పొందితే ప్రయోజనాలు

లేబర్ కార్డు ఉన్న వ్యక్తి కూతుళ్ల పెళ్లికి రూ.30వేలు, ప్రసవానికి 30వేలు(ఇద్దరు కూతుళ్లకు మాత్రమే), ఒక సంవత్సరం ముందు బోర్డునందు కార్మికుడు/ కార్మికురాలిగా నమోదైన వారికి మాత్రమ ఇది వర్తిస్తుంది.

● ప్రమాదం వల్ల చనిపోతే బాధిత కుటుంబానికి రూ. 6.30లక్షలు, సాధారణ మరణానికి లక్ష 30 వేల ఆర్థిక సహాయం అందుతుంది. కార్మికుడి దహన సంస్కారాల ఖర్చుల కోసం రూ. 30 వేలు అందిస్తారు.

● ప్రమాదవశాత్తు అంగవైకల్యం కలిగిన వారికి 2లక్షల నుండి 5లక్షల వరకు పరిహారం అందిస్తారు.

● తాత్కాలిక వైద్య ఖర్చుల కోసం కార్మికులకు నెలకు రూ.4,500 చొప్పున గరిష్ఠంగా రూ.13,500 సహాయం అందుతుంది.


జిల్లా కేంద్రంలో లేబర్ కార్డులపై ధర్నా నిర్వహిస్తున్న ఏఐటీయూసీ నాయకులు(ఫైల్)



లేబర్ గుర్తింపు కార్డు నమూనా



అర్హులు కార్డులు తీసుకోవాలి
● దుబాస్ రాములు, తెలంగాణ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు

వివిధ రంగాల్లో కార్మికులుగా పనిచేస్తున్న అర్హులందరు లేబర్ కార్డులు తీసుకోవాలి. కార్డులు లేని చాలా మంది అత్యవసర పరిస్థితుల్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. లేబర్ కార్డులపై ప్రభుత్వం అవగాహన కార్యక్రమాలు కల్పించి కార్మికులకు కార్డులు అందేలా చర్యలు చేపట్టాలి.



బయోమెట్రిక్ సిస్టం తొలగించాలి
● ఓమయ్య, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి

లేబర్ కార్డుల పొందిన మహిళ ప్రసవానికి రూ.30వేల ఆర్థిక సాయం సకాలంలో అందడం లేదు. బయోమెట్రిక్ సిస్టం వల్ల బాలింతలు బయోమెట్రిక్ పెట్టడం కష్టంగా మారిందన్నారు. బయోమెట్రిక్ సిస్టం తొలగిస్తే మరింత ప్రయోజనం చేకూరుతుంది.


లింగంపేటలోని మత్తడి పోచమ్మ ఆలయం వద్ద రథోత్సవం

ఘనంగా రథోత్సవం

● మత్తడి పోచమ్మ ఆలయం వద్ద రసవత్తరంగా కుస్తీ పోటీలు

లింగంపేట, ఏప్రిల్ 2 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని మత్తడి పోచమ్మ ఆలయం వద్ద మంగళవారం రాత్రి రథోత్సవం ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని వివిధ మండలాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చి అమ్మవారి రథోత్సవాన్ని తిలకించారు. మంగళవారం ఉదయం నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మ వారిని దర్శించుకుని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. బుధవారం కుస్తీ పోటీలు రసవత్తరంగా సాగాయి. కుస్తీ పోటీల్లో పాల్గొనేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి కాకుండా నిజామాబాద్, మెదక్, కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి వస్తాదులు తరలివచ్చారు. మహిళా వస్తాదులు మగవారితో తలపడి మగవారిని మట్టికరిపించారు. దీంతో కుస్తీ పోటీలు చూసేందుకు జనాలు వేలాదిగా తరలివచ్చారు. మహారాష్ట్రకు చెందిన 16 సంవత్సరాల వయస్సు ఉన్న పల్లవి మగవారిని అందులో పెద్ద పెద్దవారిని చిత్తు చేయడం చూసి జనాలు అశ్చర్యపోయారు. చివరి కుస్తీ మూడు తులాల వెండి కడియం కుస్తీ పోటీలో సోలా పూర్‌కు చెందిన అక్షయ్ గెలుకోగా, రెండు తులాల వెండి కడియంను సరిచంద్ గెలుచుకున్నారు. వీరి ఆలయ కమిటీ అధ్యక్షుడు అశోక్, గౌరవ అధ్యక్షుడు శంకర్ గౌడ్, మారుతిలతో పాటు నారాగౌడ్, క్రాంతి ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. మూడు రోజుల పాటు అంగ రంగ వైభవంగా సాగిన ఉత్సవాలు నేటితో ముగిశాయి.


కుస్తీ పోటీలలో మగవారిని చిత్తు చేస్తున్న బాలిక

హెచ్‌సీయూ భూములు అమ్మే నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి


టీయూలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న విద్యార్థి నాయకులు

● ఏబీవీపీ ఆధ్వర్యంలో టీయూ బంద్


ప్రభుత్వ దిష్టిబొమ్మకు శవయాత్ర నిర్వహిస్తున్న విద్యార్థి నాయకులు

డిచ్‌పల్లి, ఏప్రిల్ 2 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ యూనివర్సిటీ ఏబీవీపీ ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూమిని ప్రభుత్వంవేలం ద్వారా అమ్మే నిర్ణయానికి నిరసనగా తెలంగాణ యూనివర్సిటీలో బుధవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మకు పాడె నిర్వహించి దహనం చేశారు. ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు శివ మాట్లాడుతూ.. రాష్ట్రంలో వర్సిటీ భూములను కాంగ్రెస్ ప్రభుత్వం అమ్ముకుంటూ విద్యా వ్యవస్థను నాశనం చేస్తుందని విమర్శించారు. మేధవులంతా ఈ విషయంలో నిమ్మకునీరెత్తిన్నట్లు వ్యవహరించడం సరికాదన్నారు. నిరసన తెలుపుతున్న విద్యార్థి నాయకులపై పోలీసులు దాడులు చేయడం సిగ్గు చేటన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వంస్పందించి వర్సిటీ భూముల అమ్మకం విరమించుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ విద్యార్థులు అమృత్‌చారి, సాయికుమార్, సమీర్, ఆశోక్, అజయ్, అనిల్, పృథ్వీ, నరేందర్, రమన, ఉదయ్, సాయి కౌషిక్, అనిల్ పాల్గొన్నారు.

టీయూ కళాశాల ఎదుట ఏఐఎస్ఎఫ్ నిరసన

సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్మే ఆలోచన ప్రభుత్వం తక్షణమే విక్రయించుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి తన వద్ద విద్యాశాఖ ఉంచుకొని భూములను అమ్మాలను కోవడం సిగ్గు చేటని వర్సిటీ ఏఐ ఎస్ఎఫ్ కన్వీనర్ సంజయ్ చందు అన్నారు. బుధవారం వర్సిటీ కళాశాల ఎదుట విద్యార్థులతో కలిసి ఆందోళన నిర్వహించారు. విద్యార్థులను అక్రమంగా అరెస్టు చేయడం పోలీసులకు, ప్రభుత్వానికి తగదని వర్సిటీల్లో పరిశోధనలు, నాణ్యమైన బోధన దక్షిణ భారత్‌లోనే హెచ్‌సీయూకు మంచి గుర్తింపు ఉందని పేర్కొన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో ఉన్న విద్యార్థులను పోలీసు పాలన చేయడం తగదన్నారు. ఈ నిరసనలో విద్యార్థి నాయకులు చత్రు, భార్గవ్, అజయ్,సుజాత,అమృత, పాల్గొన్నారు.

హెచ్‌సీయూ భూములపై ప్రభుత్వం వెనక్కి తగ్గాలి

నిజామాబాద్ అర్బన్: హైదరాబాద్ సెంట్రల్ యూని వర్సిటీలో 400 ఎకరాల యూనివర్సిటీ భూములను వేలం వేయడం ద్వారా అమ్మే నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం నగరంలోని గిరిరాజ్ కళాశాల వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర సహాయ కార్యదర్శి రఘురాం మాట్లాడుతూ సెంట్రల్ యూనివర్సిటీ భూములను చదును చేస్తున్న జేసీబీలను అడ్డుకునేందుకు వెళ్తున్న విద్యార్థులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం సరికాదన్నారు. ప్రజాపాలనలో విద్యార్థులపై ఉక్కుపాద మోపడం ఏంటని ప్రభుత్వం మొండి వైఖరిని వీడి భూముల వేలం వేయడాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షు రాలు అంజలి, నాయకులు నవీన్, కృష్ణ, వంశీ, తదితరులు పాల్గొన్నారు.


నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఎం నాయకులు

హెచ్‌సీయూ విద్యార్థుల అక్రమ అరెస్టుకు నిరసనగా ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

సుభాష్‌నగర్: హెచ్‌సీయూ విద్యార్థుల అక్రమ అరెస్టుకు నిరసనగా సీపీఎం ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. జిల్లా కేంద్రంలోని బస్టాండ్ వద్ద ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు మాట్లాడుతూ హెచ్‌సీయూ విద్యార్థులు తమ పరిధిలోని 400 ఎకరాల భూములను ప్రభుత్వం అమ్మకుండా ఉండాలని నాలుగు రోజులుగా నిరసనలు చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం పోలీసులను ప్రయోగించి అక్రమంగా అరెస్టులు చేయిస్తూ నిర్బంధాలకు గురిచేస్తుందన్నారు. ఎస్ఎఫ్ఐ విద్యార్థి కార్యకర్తలపైన మర్డర్ కేసును ప్రయోగించి జైలుపాలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రజలు తమ సమస్యలను శాంతియుతంగా చెప్పుకునే అవకాశం కల్పించకుండా గత ప్రభుత్వం మాదిరిగానే నిర్బంధాలతో అణచాలనుకుంటే ప్రభుత్వం తీవ్ర వ్యతిరేకతను మూటకట్టుకునే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం అక్రమ కేసులను ఎత్తివేసి వందల ఎకరాల భూమిని యూనివర్సిటీకి కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకట్రాములు, నూర్జహాన్, గంగాధర్, విఘ్నేష్, రాము లు, దినేష్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

సన్నబియ్యం పంపిణీ సాఫీగా జరగాలి

(ఐదో పేజీ తరువాయి)

పంపిణీ పూర్తయ్యిందని ఇది మొత్తం కోటాలో 38 శాతం ఇప్పటికే పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఎలాంటి జాప్యానికి తావులేకుండా సకాలంలో లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ జరిగేలా కృషి చేయాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా సివిల్ సప్లయి మేనేజర్ శ్రీకాంత్‌రెడ్డి, సహాయ అధికారి రవి రాథోడ్, రేషన్ డీలర్ హిమబిందు, రేషన్ డీలర్ల సంఘం జిల్లా కార్యదర్శి పార్థసారధి, నగర కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, సంయుక్త కార్యదర్శి విక్కియాదవ్, తదితరులు ఉన్నారు.

రేషన్ దుకాణాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్..

జిల్లా కేంద్రంలోని చంద్రశేఖర్ కాలనీలోగల పలు రేషన్ దుకాణాలను అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం పంపిణీ ప్రారంభించిన నేపథ్యంలో లబ్ధిదారులకు సజావుగా బియ్యం పంపిణీ చేస్తున్నారా లేదా అని ఆయన పరిశీలన చేశారు. 23, 31 నెంబర్ రేషన్ షాపులను పరిశీలించి బియ్యం పంపిణీ తీరును క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు. రేషన్ కార్డు కలిగిన కుటుంబాలలోని సభ్యుల సంఖ్యకు అనుగుణంగా బియ్యం నిల్వలు కేటాయించబడ్డాయా లేదా అనే విషయాన్ని ఆరా తీశారు.ఎలాంటి అవాంతరాలు లేకుండా బియ్యం పంపిణీ సజావుగా జరిగేలా చూడాలని రేషన్ డీలర్లు సంధ్యారాణి, గంగామణిలను ఆదేశించారు.

రాజీవ్ గాంధీ యువ వికాసం పథకాన్ని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలి

● బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో



వర్నిలో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్

వర్ని,ఏప్రిల్2(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ గాంధీ యువ వికాసం పథకాన్ని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో అన్నారు. బుధవారం వర్ని మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల కార్యదర్శులతో, ఎంపీవోలతో సమావేశం నిర్వహించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులను జతపరిచే పురోగతిని పర్యవేక్షించారు. పర్యవేక్షణలో ఏర్పడుతున్న సమస్యలపై చర్చించారు. ప్రభుత్వం నుండి నిధుల ప్రవాహం స్థిరంగా ఉంటుందని హామీ ఇవ్వడం ద్వారా లబ్దిదారులలో గృహ నిర్మాణం చేపట్టేలా ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఎంపీవోలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక

సుభాష్‌నగర్, ఏప్రిల్ 2 (ఆంధ్రజ్యోతి):విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికను గురువారం నిర్వహిస్తున్నట్లు నందిపేట్ ఏడీఈ అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు.మాక్లూర్ మండలం గొట్టుముక్కల ఉప కేంద్రం పరిధిలో ఉదయం 10.30ల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నందిపేట్, మాక్లూర్ మండల విద్యుత్ వినియోగదారులు విద్యుత్‌కు సంబంధించిన సమస్యలను వెనువెంటనే పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీజీఆర్ఎఫ్ చైర్మన్ పాల్గొంటారని తెలిపారు.

4న ప్రైవేటు రంగంలో ఉద్యోగాలకు జాబ్‌మేళా

నిజామాబాద్ అర్బన్, ఏప్రిల్ 2 (ఆంధ్రజ్యోతి):జిల్లాలోని నిరుద్యోగులకు ప్రైవేటు రంగంలో ఉద్యోగాల కోసం ఈనెల 4న ఉద్యోగమేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి మధుసూదన్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కమ్ఎక్స్‌ప్రెస్, అమెజాన్ కంపెనీల ఆధ్వర్యంలో టెలికాలర్, సూపర్‌వైజర్స్‌సేల్స్ ఎగ్జిక్యూటీవ్, డెలివరీ బాయ్స్ ఉద్యోగాల కోసం నిర్వహించనున్న ఈ జాబ్‌మేళాలకు ఇంటర్మీడియెట్, ఏదైనా డిగ్రీ పాసైన స్త్రీ, పురుష అభ్యర్థులు అర్హులని నిజామాబాద్, హైదరాబాద్‌లలో ఎంపికైన వారు జాబ్ చేయాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈ నెల 4వ తేదీ శివాజీనగర్ జిల్లా ఉపాధి కార్యాలయంలో ఉదయం 10.30ల నుంచి నిర్వహించనున్న జాబ్‌మేళాకు రెజ్యూమ్, బయోడేటా, ఆధార్‌కార్డు, ఎస్సెస్సీ మెమో, ఫోటోలతో హాజరుకావాల న్నారు. ఇతర వివరాలకు 9948748428, 6305743423 నెంబర్లను సంప్రదించాలన్నారు.

ఎల్ఆర్ఎస్ గడువు 31 వరకు పెంపు

సుభాష్‌నగర్, ఏప్రిల్ 2 (ఆంధ్రజ్యోతి):ఎల్ఆర్ఎస్ గడువును ఏప్రిల్ 31 వరకు పెంచుతున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసింది. మార్చి 31 వరకే ఎల్ఆర్ఎస్ గడువు ముగిసిపోవడంతో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు వేలకు వేలు పెండింగ్‌లో ఉండటంతో ఏప్రిల్ 31 వరకు పెంచుతున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. నగర పాలక సంస్థ పరిధిలో 2020లో సుమారు 33వేలకు పైగా దరఖాస్తులు రాగా ఇప్పటి వరకు కేవలం 3వేల నుంచి 4వేల వరకు మాత్రమే ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు పూర్తయ్యాయి. సర్వర్ మొరాయించడం, తదితర సమస్యలతో దరఖాస్తులు నత్తనడకన సాగాయి. ప్రభుత్వం మరోమారు అవకాశం కల్పించడంతో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఇద్దరి వ్యక్తులపై కేసు నమోదు

డిచ్‌పల్లి, ఏప్రిల్ 2 (ఆంధ్రజ్యోతి): డిచ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ధర్మారం గ్రామంలో గత అర్ధరాత్రి సమయంలో ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమ మొరం తరలిస్తున్న టిప్పర్ లను పట్టుకునేందుకు వెళ్లిన డిచ్‌పల్లి ఠాణాకు చెందిన కానిస్టేబుళ్లు వినోద్, నిఖిల్ లపై టిప్పర్ డ్రైవర్ నగేశ్, యాజమాని నరేశ్‌లు దురుసుగా ప్రవర్తించడంతో వారిపై కేసు నమోదు చేసినట్లు డిచ్‌పల్లి ఎస్సై-2 సత్యం తెలిపారు.గతఅర్ధరాత్రి మొరం తరలింపు విషయం తెలుసుకొని పెట్రోలింగ్ చేస్తున్న కానిస్టేబుళ్లు నిఖిల్, వినోద్ లు వాహనాలను నిలిపివేయగా వారిపై టిప్పర్ యాజమని, డ్రైవర్ లు దురుసుగా మాట్లాడుతూ.. విధులకు అటంకం కల్పించారని దీంతో వారిపై 303 క్లాస్-1, 132, 121,351, సెక్షన్ ల కింద కేసు నమోదు చేశామని ఎస్సై-2 పెర్కొన్నారు.మొరంతరలిస్తున్న టిప్పర్‌లను ఠాణాకు తరలించినట్లు తెలిపారు.

ముగిసిన ఉచిత యోగా శిబిరం

నిజామాబాద్ కల్చరల్, ఏప్రిల్ 2 (ఆంధ్రజ్యోతి):విశ్వహిందూ పరిషత్ ఇందూరు శాఖ ఆధ్వర్యంలో పది రోజులుగా ఆదర్శనగర్‌లో నిర్వహిస్తున్న ఉచిత యోగా శిబిరం బుధవారంతో ముగిసింది. యోగాలో భాగంగా యోగా ఆచార్యులు పదిరోజులుగా శిక్షకులకు వివిధ యోగాసనాలు ఎలా వేయాలో తెలపడంతో పాటు వాటి వల్ల వచ్చే ప్రయోజనాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా కమిటీ సభ్యులు, ఆదర్శనగర్ కమిటీ సభ్యులను బుచ్చన్న ఘనంగా సన్మానించారు.

ఓపెన్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

నిజామాబాద్ అర్బన్, ఏప్రిల్ 2 (ఆంధ్రజ్యోతి):ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా నిర్వహించే పదవ తరగతి, ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధ వారం ఆయన ఛాంబర్‌లో ఓపెన్ పరీక్షలపై సంబంధిత అధికారులకు సమీక్ష నిర్వహించారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో అదనపు డీసీపీ బస్వారెడ్డి, ఏసీ విజయ్‌భాస్కర్, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ తూలరవీందర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ముగిసిన పదో తరగతి పరీక్షలు

కమ్మర్‌పల్లి, ఏప్రిల్ 4:(ఆంధ్రజ్యోతి) గత నెల 21 నుంచి ప్రారంభమైన పదోతరగతి పరీక్షలు బుధవారం సోషల్ పరీక్షతో ముగిసాయి. చివరి రోజు పరీక్ష కేంద్రాల నుంచి విద్యార్థులు అనందోత్సవాలతో కన్పించింది.

కోటగిరి: కోటగిరి, పోతంగల్, రుద్రూరు మండలాల్లో పదో తరగతి పరీక్షలు బుధవారంతో ప్రశాంతంగా ముగిశాయి. కోటగిరిలో రెండు, పోతంగల్‌లో ఒకటి, రుద్రూరులో రెండు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయగా సుమారు 600మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. పదో తరగతి పరీక్షలు ముగియడం పట్ల విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు

నగరంలో జోరుగా జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర



పోలీసులతో మాట్లాడుతున్న తాహెర్‌బిన్ హందాన్

నిజామాబాద్‌అర్బన్, ఏప్రిల్ 2 (ఆంధ్రజ్యోతి):రాజ్యాంగ పరిరక్షణలో భాగంగా జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలనే ఉద్దేశ్యంతో జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు బుధవారం నగరంలోని 23వ డివిజన్‌లో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహించారు. రాష్ట్ర ఉర్దూ అకాడమి చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్, జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ ఇన్‌చార్జి సత్యనారాయణగౌడ్, నుడా చైర్మన్ కేశవేణు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. నగరంలోని పూలాంగ్‌లోగల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం రాజ్యాంగ పరిరక్షణ ప్రతిజ్ఞ చేశారు. ఆ తర్వాత 23వ డివిజన్‌లో రెండు కిలోమీటర్లు రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారతదేశ రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రజల్లో రాజ్యాంగ విలువలపై అవగాహన పెంచడమే లక్ష్యంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని అంబేద్కర్, గాంధీ, పూలే లాంటి గొప్ప వారి ఆలోచనల నుంచి పుట్టిన పవిత్ర గ్రంథం అన్నారు. పార్లమెంట్ సాక్షిగా బీజేపీ రాజ్యాంగాన్ని అవమానించాలని చూస్తుందని హోం మంత్రి అమిత్‌షా అంబేద్కర్‌ను పార్లమెంట్ సాక్షిగా అవమానించారని అన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ కోఆర్డినేటర్ శేఖర్‌గౌడ్, నాయకులు రత్నాకర్, విజయ్‌పాల్‌రెడ్డి, ఆకుల శ్రీశైలం, సాయిరెడ్డి, ఉషా, సంతోష్, ప్రమోద్, తదితరులు పాల్గొన్నారు.

● జెండా గద్దె విషయంలో గొడవ

జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ కార్యక్రమంలో భాగంగా నగరంలోని శివాజీనగర్ వద్ద కాంగ్రెస్ పార్టీ జెండా గద్దెను నిర్మించి జెండా ఎగరవేయడానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఆర్ఆర్ చౌరస్తాలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షుడు రామర్తి గోపి ఆధ్వర్యంలో జెండా ఎగరవేయడానికి ప్రయత్నించగా బీజేపీ నాయకులు అనుమతి లేకుండా ఎలా జెండా గద్దెను నిర్మించి ఎగరవేస్తారని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు జెండా ఎగరవేయకుండా అడ్డుకున్నారు. కొద్దిసేపు బీజేపీ నాయకులకు, కాంగ్రెస్ నాయకులకు మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. అనంతరం కాంగ్రెస్ నాయకులు జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఉర్దూ అకాడమి చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్ మాట్లాడుతూ ఎవరికి ఇబ్బందులు లేకుండా గద్దె నిర్మాణం చేపట్టాలని సూచించారు. రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరు గౌరవించాలన్నారు

మాదక ద్రవ్యాలతో భవిష్యత్తు అంధకారం

● డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతి

ధర్పల్లి, ఏప్రిల్ 2 (ఆంధ్రజ్యోతి):మాదక ద్రవ్యాలు, డ్రగ్స్, మత్తు పదార్థాలు తదితర వాటి వల్ల భవిష్యత్తు అంధకారం అవుతుందని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జ్యోతి అన్నారు. బుధవారం డిగ్రీ కళాశాలలో యాంటి నార్కొటిక్ బ్యూరో రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డ్రగ్స్ బారిన యువత పడవద్దని సూచించారు. మత్తు పదార్థాల వల్ల యువతతో పాటు వారి కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శ్రీరాం, శ్రీనివాస్‌రెడ్డి,గంగాధర్,సంజీవ్‌కుమార్,శారద,సాయికుమార్, పాల్గొన్నారు.

ఆరోగ్య విస్తరణ అధికారికి ఉగాది కవి పురస్కారం

ఇందల్వాయి, ఏప్రిల్ 2 (ఆంధ్రజ్యోతి):ఇందల్వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య విస్తరణ అధికారిగా పనిచేస్తున్న ఎనుగందుల శంకర్‌కు ఉగాది కవి పురస్కారం బుధవారం లభించింది. నూతన తెలుగు సంవత్స రాది ఉగాది సందర్భంగా నిజామాబాద్‌లోని లక్ష్మిగణపతి ఆలయంలో జరి గిన కవి సమ్మేళనంలో జిల్లా విద్యాశాఖాధికారి అశోక్ ఆధ్వర్యంలో పురస్కారాన్ని అందుకున్నారు.ఉగాది కవి పురస్కారాన్ని వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ఆరోగ్యవిస్తరణ అధికారికి లభించడం పట్ల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రాజశ్రీ అభినందనలు తెలియజేశారు. శంకర్‌రాసిన కవిత లు,వ్యాసాలకుఎన్నోజాతీయ అవార్డులు,ప్రశంసాపత్రాలను అందుకున్నారు.

టీయూలో బాబు జగ్జీవన్ రావు జయంతి పోస్టర్ల ఆవిష్కరణ

డిచ్‌పల్లి, ఏప్రిల్ 2 (ఆంధ్రజ్యోతి): బాబు జగ్జీవన్ రావు గొప్ప మానవీయ విలువలకు ప్రతీ రూపమని టీయూ వీసీ యాదగిరి రావు అన్నారు. బుధవారం తెలంగాణ వర్సిటీలో రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు జగ్జీవన్ రావు జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని వీసీ పేర్కొన్నారు. భారత సమ్మిళత వృద్ధి అనే అంశంపై ఈ నెల 5న నిర్వహించే ఒక రోజు సెమినార్ బ్రోచర్‌ను వీసీ, రిజిస్ట్రార్‌లు ఆవిష్కరించారు. ఈ కార్యక్ర మం లో రిజిస్ట్రార్ యాదగిరి, అధ్యాపకులు, ప్రవీన్, ఘంట చంద్రశేఖర్, ఆరతి, వాణి, భ్రమరాంభిక,లు పాల్గొన్నారు.

ప్రారంభమైన విగ్రహ ప్రతిష్ఠాపన పూజలు

నిజామాబాద్ కల్చరల్, ఏప్రిల్ 2 (ఆంధ్రజ్యోతి):నగరంలోని వినాయక్ నగర్‌లోగల సంకట మోచన హనుమాన్ మందిర ఆలయంలో సీతారామ, లక్ష్మణ, ఆంజనేయ, శివ నూతన ఉత్సవ విగ్రహాల ప్రతిష్ఠాపన పూజలు బుధవారం ప్రారంభమయ్యాయి. పూజలో భాగంగా మొదటి రోజున గణపతిగౌరీ, పున్యహావచన పూజలు నిర్వహించి విగ్రహాలకు అభిషేకాలు జరిపారు.ఆలయకమిటీ ప్రతినిధులతో పాటు చుట్టుపక్కల కాలనీ వాసులు పాల్గొన్నారు.

ఢిల్లీ బీసీ పోరు గర్జనలో నాయకులు

నిజామాబాద్‌అర్బన్, ఏప్రిల్ 2 (ఆంధ్రజ్యోతి):మేమెంతో మాకు అంత వాటా అనే నినాదంతో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధ వారం ఢిల్లీ లో నిర్వహించిన బీసీల పోరు గర్జనలో జిల్లాకు చెందిన బీసీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఢిల్లీలోని జంతర్ మం తర్ వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీని వాస్‌గౌడ్, జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్, నాయకులు దర్శనం దేవేందర్, కొయ్యాడశంకర్, పాల్గొన్నారు.

కత్తితో బెదిరించిన వ్యక్తి అరెస్టు

నిజామాబాద్ అర్బన్, ఏప్రిల్ 2 (ఆంధ్రజ్యోతి):ఈనెల 31వ తేదీన బోధన్ రోడ్‌లోగల దుర్గా వైన్స్‌లో కత్తితో బెదిరించి డబ్బులు డిమాండ్ చేసిన షేక్ అల్తాఫ్ అనే వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఒకటవ టౌన్ ఎస్‌హెచ్ వో రఘుపతి తెలిపారు. వైన్స్ షాపులో మద్యం విక్రయిస్తున్న సతీష్‌రెడ్డి, నాగరాజులను డబ్బులు ఇస్తావా లేదా అని కత్తితో బెదిరించి అక్కడికి వచ్చిన కస్టమర్లను కూడా బెదిరించాడు. అల్తాఫ్‌పై గతంలో ముద్కేడ్ పోలీస్ స్టేషన్‌లో హత్యనేరం కేసు నమోదైనట్లు ఆయన తెలిపారు.

సన్నబియ్యంలో 90 శాతం కేంద్ర ప్రభుత్వానిదే

ధర్పల్లి, ఏప్రిల్ 2 (ఆంధ్రజ్యోతి):రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా సరఫరా చేసే సన్నబియ్యంలో కేంద్ర ప్రభుత్వ వాటా 90 శాతం ఉందని మండల బీజేపీ నాయకులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోగల రేషన్ షాపుల వద్ద లబ్ధిదారులకు సన్నబియ్యం సరఫరాపై వివరించారు. 10 శాతం ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వం తామే మొత్తం బియ్యాన్ని ఇస్తున్నట్లు గొప్పలు చెప్పుకోవడం మానుకోవాలని హితవు పలికారు. కేంద్రం ప్రతి వ్యక్తికి 5 కిలోల చొప్పున ఇస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం కేవలం కిలో మాత్రమే ఇచ్చి ఫోటోలకు ఫోజులు ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షుడు మహిపాల్ యాదవ్, కర్నగంగారెడ్డి, గంగదాసు, నరేష్, మహేష్, వెంకన్న, రాజశేఖర్, అక్షయ్, రాము, పెంటన్న, మల్లయ్య, ప్రణయ్, జ్ఞానేశ్వర్, గంగాధర్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

సర్వాయి పాపన్న గౌడ్‌కు ఘన నివాళి

నిజామాబాద్ అర్బన్, ఏప్రిల్ 2 (ఆంధ్రజ్యోతి):సర్వాయి పాపన్న గౌడ్ కొనసాగించిన పోరాట స్ఫూర్తి అందరికి అనుసరనీయమని రాష్ట్ర ఉర్దూ అకాడమి చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్, అదనపు కలెక్టర్ అంకిత్‌లు అన్నారు. బుధవారం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని వినాయక్‌నగర్‌లోగల సర్వాయి పాపన్న విగ్రహానికి రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్, అదనపు కలెక్టర్ అంకిత్, తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోరాట యోధుడు పాపన్నగౌడ్ వర్ధంతి వేడుకలను అధికారికంగా ప్రభుత్వం నిర్ణయించడం ఆనంద కరమన్నారు. అన్యాయాన్ని ఎదురించేందుకు సర్వాయి పాపన్న కనబర్చిన పోరాట తెగువ అందరికి స్ఫూర్తిదాయకమన్నారు. ఆనాటి రాచరిక వ్యవస్థలోనూ దౌర్జన్యాలను ఎండగడుతూ సర్వాయి పాపన్న వేలాది మందితో సైన్యాన్ని సమీకరించుకొని పన్నులు లేని వ్యవస్థను నెలకొల్పారని అన్నారు. ఆయన ఆశయాలను అనుగుణంగా సామాన్యులకు ఫలాలు అందించే విధంగా కృషి చేయాలన్నారు. గీతకార్మికులు ఐక్యమత్యంగా ఉంటూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్య క్రమాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి స్రవంతి, నర్సయ్య, గంగాధర్, పట్టణ గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి సత్యనారాయణగౌడ్, గౌడ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ మారయ్యగౌడ్, లక్ష్మణ్‌గౌడ్, పాల్గొన్నారు.

డిచ్‌పల్లి:సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతిని బుధవారం గౌడ యువజన నాయకులు నిర్వహించారు. ఈ సందర్భం గా సర్దార్ సర్వాయి పాపన్న చిత్ర పటానికి గౌడ యువజన నాయ కుడు తొర్లి కొండ రాజు పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘంనాయకులు, పలు పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

ప్రపంచంలో భారత్‌ను అగ్రభాగాన నిలపాలి

● టీయూ వీసీ యాదగిరి రావు

డిచ్‌పల్లి, ఏప్రిల్ 2 (ఆంధ్రజ్యోతి): టీయూలో అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జూలై 17,18 వ తేదిల్లో ఎంపావరింగ్ ఇన్ ఇండియ 2047 స్టాటజీస్ ఫర్ స్లస్టెయ్ నబుల్ డెవలప్‌మెంట్ అనే జాతీయ అంశంపై రెండు రోజుల పాటు జరిగే సదస్సు బ్రోచర్‌ను వీసీ యాదగిరి రావు, రిజిస్ట్రార్ యాదగిరిలు ఆవిష్కరించారు.ఈ సదస్సులో రిజిస్ట్రార్ యాదగిరి, డీన్ ఘంట చంద్రశేఖర్, కన్వీనర్ పున్నయ్య, కోకన్వీనర్ సంపత్, అధ్యాపకులు దత్తహరి పాల్గొన్నారు.

నగరంలోని పలు టిఫిన్ సెంటర్లకు జరిమానాలు

సుభాష్‌నగర్, ఏప్రిల్ 2 (ఆంధ్రజ్యోతి):నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో పలు టిఫిన్ సెంటర్లపై తనిఖీలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని గాజుల్‌పేట్‌లోగల పలు టిఫిన్ సెంటర్లపై మున్సిపల్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఉదయం నుంచి పలు టిఫిన్ సెంటర్లలో తనిఖీలు నిర్వహించి శుభ్రంగా లేని టిఫిన్ సెంటర్లకు జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా సానిటరీ ఇన్స్‌పెక్టర్ మహిపాల్ మాట్లాడుతూ టిఫిన్ సెంటర్ యజమానులు ఆహార పదార్థాలను శుభ్రంగా ఉంచాలని తనిఖీలు ఎప్పటికప్పుడు నిర్వహిస్తామని తెలిపారు.

బాధిత కుటుంబానికి పోచారం పరామర్శ



వెంకటేశ్వర్ రావు దేశాయ్‌ని ఓదారుస్తున్న పోచారం

కోటగిరి,ఏప్రిల్2(ఆంధ్రజ్యోతి): బోధన్ మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ సునీతా దేశాయ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటేశ్వర్ రావు దేశాయ్‌ల తనయుడు ప్రీతం దేశాయ్ గుండెపోటుతో మృతి చెందడంపై రాష్ట్ర వ్యవసాయ సలహదారులు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ప్రీతం దేశాయ్ మంగళవారం ఇంట్లో ఆకస్మాత్తుగా గుండెపోటుకు గురై మృతి చెందగా ఆయన మృతదేహాన్ని రుద్రూరు స్వగ్రామానికి బుధవారం తరలించారు. అంత్యక్రియల్లో బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. వెంకటేశ్వర్ రావు దేశాయ్‌ని, కుటుంబ సభ్యులను పరామర్శించారు.పార్థివదేహనికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అంతిమ యాత్రలో పాల్గొన్నారు. ప్రీతం దేశాయ్ మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ పోచారం కన్నీటి పర్యంతమయ్యారు. అంతిమ యాత్రలో మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, పలు పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేస్తుంది



బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

● రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి

ధర్పల్లి, ఏప్రిల్ 2 (ఆంధ్రజ్యోతి):పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేయలేని అభివృద్ధి పనులను కేవలం 15 నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపించిందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని రామడుగు, కేశారం, మైలారం, చల్లగరిగె, రేకులపల్లి, దనంబండ తండా, దుబ్బాక గ్రామాల్లో 12కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలను కోటీశ్వరులుగా చూడాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యం అని ఆయన పేర్కొన్నారు. డ్వాక్రా మహిళలకు బస్సులకు రుణసౌకర్యం కల్పించి వారిని ఆర్థికంగా నిలదొ క్కుకునే విధంగా చూస్తున్నామన్నారు. రైతులకు రుణమాఫీ, మద్దతు ధర, 2లక్షల రుణమాఫీ, సన్నాలకు రూ.500ల బోనస్, ఉచిత బస్సు, ఉచిత కరెంటు, తదితర సంక్షేమ పథకాలను రాష్ట్రంలో అమలు జరుగుతున్నా యని అన్నారు. విడతల వారిగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని ఆయన ప్రజలకు వివరించారు. సన్నబియ్యం పథకం దేశంలోనే తెలంగాణలో అమలు చేస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇళ్లులేని నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామన్నారు. రెండో విడతలో స్థలం లేని వారికి 75 గజాల స్థలం కేటాయించి ఇళ్లు నిర్మించే బాధ్యత తమదేనన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పగంగారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాల్‌రాజ్, చెలిమెల నర్సయ్య, మిట్టపల్లి గంగారెడ్డి, మహేందర్, బేల్దారి గోపి, చెలిమెల శ్రీనివాస్, పుప్పాల సుభాష్, ఆనంద్, నర్సారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు పదవీ విరమణ తప్పదు



కిషన్‌రావును సన్మానిస్తున్న దృశ్యం

డిచ్‌పల్లి, ఏప్రిల్ 2 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగులకు పదవి విరమణ తప్పదని జిల్లా కార్మికశాఖ అధికారి, మండల ప్రత్యేకాధికారి యోహన్ అన్నారు. బుధవారం డిచ్‌పల్లి మండల నడిపల్లి మేజర్ పంచాయతీ కార్య దర్శి నిట్టు కిషన్ రావు పదవి విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 35ఏళ్ల సుదీర్ఘ ఉద్యోగం జీవి తంలో ఎన్నో సమస్యలు వచ్చిన ఒర్పుగా వాటిని పరిష్కరించుకుంటూ ప్రజలకు సేవలందించడం గొప్ప విషయమన్నారు. అనంతరం కిషన్ రావు దంపతులకు పూలమాల వేసి శాలువలతో, మెమోంటోలతో సన్మా నించారు. ఈ కార్యక్రమంలో డీఎల్పీవో శ్రీనివాస్, ఎంపీడీవో శ్రీనివాస్ గౌడ్, సూపరిండెంట్ నవనీత, ఇన్‌చార్జి కార్యదర్శి రజత్, మాజీ ఎంపీపీ కంచెట్టి గంగాధర్, చిన్నొళ్ల నర్సయ్య, మాజీ సర్పంచి సతీశ్ రావు, మండల కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలకు అందుబాటులో ఉండాలి



ఆలూర్‌లో కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

నందిపేట,ఏప్రిల్ 02 (ఆంధ్రజ్యోతి) ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలకు అందుబాటులో ఉండాలని, అప్పుడే పాలన సజావుగా జరుగుతుందని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అన్నారు. బుధవారం నందిపేట మండలంలోని వన్నెల్(కె) గ్రామంలో నూతనంగా నిర్మించిన జిల్లా కేంద్ర సహకార బ్యాంకు బ్రాంచీని డీసీసీబీ చైర్మెన్ కుంట రమేష్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. అనంతరం ఖుద్వాన్‌పూర్‌లో నిర్మించిన గోదాం ను, డొంకేశ్వర్ మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయాన్ని ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన మండలాల్లో ప్రభుత్వ కార్యాలయాల సముదాయాలను ఓకే చోట ఉండేటట్లు చూస్తామని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం జిల్లా కేంద్ర సహకార సంస్థ చైర్మెన్ కుంట గంగారెడ్డి మాట్లాడుతూ రైతులకు ఏల్లప్పుడు సహకార బ్యాంకు సేవలు అందుబాటులో ఉంటా యన్నారు. దీనికి దగ్గట్టుగా డీసీసీబీ పాలక వర్గం ఉద్యోగులు కలిసి పని చేస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా డీసీసీబీ చైర్మెన్ కుంట రమేష్ రెడ్డిని ఖుద్వాన్‌పూర్ పీఏసీఎస్ చైర్మెన్ కార్తీక్‌రెడ్డి సన్మానించారు. ఈకార్యక్రమంలో మార్క్‌ఫెడ్ చైర్మెన్ మార గంగారెడ్డి, ముఖ్య కార్యనిర్వహణ అధికారి నాగభూషణ్ వందే, ఖుద్వాన్‌పూర్ పీఏసీ ఎస్ చైర్మెన్ వాకిడి కార్తీక్ రెడ్డి, వన్నెల్(కె) బ్యాంకు మేనేజర్ జ్యోతి, మాజీ ఎంపీపీ వాకిడి సంతోష్ రెడ్డి, ఎంపీడీవో బి శ్రీనివాస్ రావు, నాయకులు తదితరులు ఉన్నారు.

● ఇందిరమ్మ ఇళ్లను త్వరిత గతిన ప్రారంభించాలి

ఆర్మూర్ రూరల్, ఏప్రిల్02(ఆంధ్రజ్యోతి): ఆలూర్ మండలంలో ఇందిరమ్మ ఇళ్లను త్వరగా ప్రారంభించాలని ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం ఆలూర్‌లో నూతన మండల పరిషత్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి మాట్లాడుతూ ఎంపీడీవో కార్యాలయం ఏర్పాటుతో 9 గ్రామాల ప్రజలకు పరిపాలన సులభతరం అవుతుందన్నారు. అనం తరం నూతన ఎంపీడీవో గంగాధర్‌ను అభినందించి ఆయన స్థానంలో కూర్చొబెట్టారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఎంపీడీవో సాయిరాం, ఎంపీవో శ్రీనివాస్, తహసీల్దార్ రమేష్, అధికారులు పాల్గొన్నారు.

చికెన్ ధరలు

రకం	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	రూ.150	రూ.270	రూ. 300
వెన్‌కాబ్(కిలో)	రూ.160	రూ.280	రూ. 310

బంగారం ధరలు

బిస్కెట్ (10 గ్రా.)	ఆర్నమెంట్(10 గ్రా.)	వెండి(10 గ్రా.)
రూ.93,900	రూ.86,400	రూ.1050

సినిమా గైడ్ నిజామాబాద్

పీవీఆర్ మల్టీప్లెక్స్.. వేణుమాల్

స్క్రీన్-1 : సికిందర్ (హిందీ) (10.00, 1.00, 4.00, 7.00, 10.00)
స్క్రీన్-2 : మ్యాడ్ స్క్వేర్ (10.35, 1.20, 7.40, 10.25)
: ఎల్-2 ఎంపురాన్ (4.05)
స్క్రీన్-3 : వీర ధీర (10.15)
: సికిందర్ (హిందీ) (1.35)
: మ్యాడ్ స్క్వేర్ (4.35)
: రాబిన్‌హుడ్ (7.20, 10.30)
స్క్రీన్-4 : రాబిన్‌హుడ్ (10.00, 1.10, 4.20)
: వీరధీర (7.30)
: ఎల్-2 ఎంపురాన్ (10.50)

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్..

స్క్రీన్-1 : మ్యాడ్ స్క్వేర్ (10.40, 1.20, 4.20, 7.20, 10.20)
స్క్రీన్-2 : రాబిన్‌హుడ్ (10.50, 4.45, 7.30, 10.30)
: ఎల్-2 ఎంపురన్ (1.30)
స్క్రీన్-3 : సికిందర్ (హిందీ) (11.00, 1.40, 4.30, 7.30, 10.20)

లలితామహాల్ : కోర్టు (11.15, 2.15, 6.15, 9.15)
దేవి : రాబిన్‌హుడ్ (11.15, 2.15, 6.15, 9.15)
నటరాజ్ : సికిందర్ (హిందీ) (11.15, 2.15, 6.15, 9.15)
విజయ్ : మ్యాడ్ స్క్వేర్ (11.15, 2.15, 6.15, 9.15)

- నిజామాబాద్ అర్బన్